


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 4 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 168 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వరద నష్టాలను అంచనా వేయండి

**అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి**



# తక్షణ సాయంగా 2వేల కోట్లు ఇవ్వాండి



- -వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించండి
- -కేంద్రాన్ని మరోమారు కోరిన సిఎం రేవంత్
- -మహబూబాబాద్ వరద ప్రాంతాల్లో పర్యటన
- -వరదనష్టంపై అధికారులతో సమీక్ష
- -జిల్లాల్లోనూ ఆక్రమణల తొలగింపునకు హైడ్రా

**మహబూబాబాద్,సెప్టెంబర్3(అక్షరం న్యూస్):**
కేంద్రం వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి 2వేల కోట్లను తక్షణ సాయంగా అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. వరదనష్టం భారీగా ఉందని, 5300 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారని అన్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశానని, జాతీయ విపత్తుగా గుర్తించాలని కోరానని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. జిల్లాలో పర్యటించిన ఆయన.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో కలిసి వరదలపై సమీక్ష నిర్వహించారు.మంగళవారం




## వరదల ధాటికి వేల ఎకరాల్లో

# పంటనష్టం

**నదులను తలపిస్తున్న పంటపొలాలు**
**పలు రూట్లలో ధ్వంసం అయిన రోడ్లు**
**క్షేత్రస్థాయి పర్యటనతో నష్టం అంచనాలు**
**ముందస్తుగా సహాయక చర్యల్లో అధికారులు**

**వరంగల్/ఖమ్మం,సెప్టెంబర్3(అక్షరం న్యూస్):**
తుఫాన్ ప్రభావ వర్షా లకారణంగా ..కేవలం రెండు రోజుల వ్యవధిలోనే వేల ఎకరాల పంటలు నీట మునిగాయని వేల కోట్ల ఆస్తి నష్టం సంభవించినట్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తే ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ప్రస్తుతానికిముంపు ప్రాంతాల ప్రజలకు సాయం చేయడంపైనే యంత్రాంగమంతా దృష్టి పెట్టింది.



# తెలంగాణ ఉద్యోగుల ఉదారత

## వరద బాధితులకు ఉడతాభక్తి సాయం
## ఒకరోజు వేతనం వందకోట్లు విరాళం ప్రకటన


**హైదరాబాద్,సెప్టెంబర్3 (అక్షరం న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఉదారత చాటుకున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ప్రజలు అతలాకుతల మైన సంగతి తెలిసిందే. తినడానికి తిండి లేక.. తాగడానికి నీళ్లు లేక పలు ప్రాంతాల ప్రజలు వరదలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇది చూసి చలించిపోయిన ఉద్యోగులు పెద్ద మనసు చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఒకరోజు వేతనంని ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ మంగళవారం



## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు

# కాల్పులు

## ఎన్‌కౌంటర్‌లో 9మంది మావోల హతం



రాయపూర్,సెప్టెంబర్3:
ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతం మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. దంతెవాడ-బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలతో జరిగిన కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్

# పెన్‌గంగ ప్రాంతంలో మంత్రి శ్రీధర బాబు పర్యటన

## బ్యాక్ వాటర్‌తో నష్టం వస్తోందన్న ఎమ్మెల్యే పాయల

**ఆదిలాబాద్,సెప్టెంబర్3(అక్షరం న్యూస్:**
జిల్లాలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించారు. జిల్లా సరిహద్దులో ప్రవహిస్తున్న పెన్ గంగ నది ఉధృతిని పరిశీలించారు. బ్యాక్ వాటర్‌తో వందలాది ఎకరాల పంట చేలు నీట మునిగాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంత్రికి వివరించారు. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ రాజర్షి షాను మంత్రి ఆదేశించారు. అంతకుముందు పట్టణంలో మూత పడ్డ సిమెంటు పరిశ్రమను సందర్శించారు. కేంద్ర సహకారంతో



# వరద బాధితులకు అండగా సినీ ప్రముఖులు

**కోటి విరాళం ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్**
**5లక్షలు ప్రకటించిన నటుడు విశ్వక్ సేన్**
**50లక్షల సాయం ప్రకటించిన నిర్మాత రాధాకృష్ణ**

**హైదరాబాద్,సెప్టెంబర్3(అక్షరం న్యూస్):**
తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు ఎంతో మంది సామాన్య ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం తమ తమవంతుగా సాయం చేస్తున్నప్పటికీ.. సాధ్యం కాని పరిస్థితి. ఈ క్రమంలో సినీ, రాజకీయ.. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విరాళాలు ప్రకటిస్తూ 'మేము సైతం'



## వరదసహాయక చర్యల్లో పోలీసుల

# పనితీరు భేష్

**ప్రాణాలకు తెగించి పలువురిని కాపాడిన పోలీసులు**
**సీతారాం తండాలో చిక్కుకున్న 40మంది తరలింపు**
**సిరోల్ ఎస్ఐ నగేశ్‌ను సన్మానించిన సిఎం రేవంత్**



**మహబూబాబాద్,సెప్టెంబర్3(అక్షరం న్యూస్):**
మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలతో వరదలు పోటెత్తాయి. దీంతో అధికారులు, పోలీసులు పగలు రాత్రి అని తేడా లేకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రజలకు అవసరమైన సహాయం చేస్తూ.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న 40 కుటుంబాలను పోలీసులు కాపాడారు.. వారిని సకాలంలో రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.. అంతేకాకుండా..

# తక్షణ సాయంగా 2వేల కోట్లు ఇవ్వండి

నాడు మహబూబాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... అనంతరం మహబూబాబాద్ జిల్లాలో వాటిల్లిన నష్టాలపై కలెక్టరేట్ లో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో నలుగురు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. దాదాపు 30వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని వెల్లడించారు. సహాయచర్యల్లో నిరంతరం పనిచేసిన రెవెన్యూ, పోలీసు సిబ్బందిని అభినందించారు.అధికారుల చర్యలతో ప్రాణనష్టం తగ్గించగలిగాం. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించాం. పంట నష్టం అంచనా వేసి పరిహారం అందజేస్తాం. నష్టపోయిన మూడు తండాలవాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. నష్టంపై కేంద్రానికి నివేదించడానికి నివేదిక తయారు చేయాలి. కేంద్రం దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి. ఆస్తి, ప్రాణ నష్ట పరిశీలనకు ప్రధాని మోదీని ఆహ్వానించాం. తక్షణమే రాష్ట్రానికి రూ.2వేల కోట్లు కేటాయించాలని కోరారు. వర్షం తగ్గినందున బురద తొలగించే పనులు అధికారులు ప్రారంభించాలి. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తే ఇళ్లలోని బురద తొలగించవచ్చు. విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది.. మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎంత ఒత్తిడి ఉన్నా హైడ్రా ఏర్పాటు చేసి ఆక్రమణలను కూల్చేస్తున్నాం అన్నారు. ప్రకృతి ప్రకోపిస్తే ఏం జరుగుతుందో మనం ఇతర రాష్ట్రాల్లో చూస్తున్నాం. చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. ఆక్రమణలకు సహకరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయి. పేదల ప్రాణాలు పోయాక ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ కూర్చోదు. పువ్వాడ ఆక్రమణలు తొలగించాలని హరీశ్‌రావు డిమాండ్ చేయగలరా? ఆక్రమణల తొలగింపునకు హరీశ్‌రావు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తారా? చెరువులను ఆక్రమించిన వారు ఎంతటివారైనా తొలగించాల్సిందే. ఆక్రమణల తొలగింపునకు విధివిధానాలు రూపొందించాలని సీఎం రేవంత్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. హైడ్రా తరహాలో ప్రతి జిల్లాలోనూ ఒక వ్యవస్థను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించారు. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం అని.. చెరువుల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆక్రమణలకు పాల్పడినది ఎంతటి వారైనా వదిలి పెట్టబోమని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి. మాజీ మంత్రి ఆక్రమణ వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయనే ఫిర్యాదులు వచ్చాయి. అమెరికాలో జల్సాలో మునిగి తేలుతున్న ఆయన.. ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నడు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా హరీష్ రావు ఖమ్మం పర్యటనకు పోయిండు. ఖమ్మం మాజీ మంత్రి ఆక్రమణలపైన తొలగింపునకు హరీష్ రావు సహకరిస్తారా?అని ప్రశ్నించారు.680 మందికి పునరావాసం కల్పించాం. సీతారామ తండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం. ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను ఒకే ప్రాంతానికి తరలించి అదర్శ కాలనీ నిర్మించాలని కలెక్టర్ కు ఆదేశించాం. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం అందిస్తాం. తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ రాశాం. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధాన మంత్రిని కోరుతున్నాం. దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి. వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి. వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని అన్నారు.రదలు వచ్చినప్పుడు కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా పరామర్శకు వచ్చారా..? మాసాయిపేటలో పసిపిల్లలు చనిపోతే కేసీఆర్ పరామర్శించలేదు. హైదరాబాద్ శివారులో పశు వైద్యురాలిని హత్యచేస్తే వెళ్లి చూడలేదు. మానవత్వం లేని మనిషి కేసీఆర్. ప్రతిపక్ష నేత ఎక్కడున్నాడు? ఎందుకు మాట్లాడటం లేదు? స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు.

### వరదల ధాటికి వేల ఎకరాల్లో

## పంటనష్టం

మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, సూర్యపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వానలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రోడ్లను నామరూపాల్లేకుండా చేశాయి. పంట పొలాలు నదులను తలపిస్తున్నాయి. భవనాల్లోని రెండో అంతస్తుల్లోకి నీరు వచ్చి చేరింది. చెరువులకు చాలా ప్రాంతాల్ల గండ్లు పడ్డాయి. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విధ్వంసం జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. బాధిత ప్రజలు కోలుకున్న తర్వాత వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల బృందాలు పర్యటించి నష్టాన్ని అంచనా వేయనున్నారు. వరద

ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాల్లో ప్రధానమైంది పంట నష్టాలు. సమారు నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంటలు నీటమునిగినట్టు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని ఇంకా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే మాత్రం ఇది మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ లెక్కన నాలుగున్నర కోట్లపైగానే నిధులు కావాల్సి ఉంటుంది. వరద నష్టాల్లో ఇది ప్రధానమైంది. వరద

నష్టాల్లో రెండో ప్రధానమైంది దెబ్బతిన్న భవనాలు. ఇప్పుడు చాలా మంది ప్రజల ఇళ్లు నేలమట్టమయ్యాయి. మరికొన్ని నీట మునిగి దెబ్బతిన్నాయి. వాటిని గుర్తించి వారికి పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. దీనిపై కూడా ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చింది. ఇలా దెబ్బతిన్న భవనాల్లో ప్రభుత్వ భవనాలు కూడా ఉంటాయి. ఇవి మాత్రం నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత అంచనాకు రాగలమని అధికారులు చెబుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో భారీగా రోడ్లు దెబ్బ తిన్నాయి. దాదాపు దీని నష్టం రెండువేల కోట్లకుపైగానే ఉంటుందని, వంతెనలు మరో ఏడు వందల కోట్లు నష్టం జరిగి ఉంటుందని అంటున్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు 200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడు తున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లింది. ఎక్కడికక్కడ వైర్లు తెగిపడ్డాయి. స్తంభాలు కూలిపోయాలి. ట్రాన్స్‌ఫార్మర్స్ దెబ్బతిన్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లు కూడా నీట మునిగి పోయాయి. ఈ రిపేర్ల కోసం దాదాపు 150 కోట్లకుపైగానే నిధులు అవసరం అవుతాయి. వీటితోపాటు ఆసుపత్రుల్లో జరిగినష్టం, వీధిలైట్లు, డ్రైనేజీలు, ఇతర నష్టాలు దాదాపు 15 వందల కోట్లకుపైగానే ఉండొచ్చని ప్రాథమికంగా అంచనాకు వస్తున్నారు అధికారులు. ఓవరాల్‌గా చూసుకుంటే మాత్రం ఆరు వేల కోట్ల వరకు నష్టాన్ని ఇప్పటికి అంచనా వేస్తున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. వాతావరణ హెచ్చరికలతో అప్రమత్తమై ప్రాణ నష్టాన్ని తగ్గించగలిగామని ఆస్తి నష్టాన్ని మాత్రం తగ్గించలేకపోయామని అంటున్నారు. అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కుమ్రంభీం జిల్లాలో తెలంగాణ- మహారాష్ట్ర నేషనల్?హైవే పెనుగంగా నది నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో కూడా చాలా ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. వీటి పనులను కూడా యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు.

## వరద బాధితులకు అండగా సినీ ప్రముఖులు

అంటూ ముందుకొస్తున్నారు. ఇప్పటికే వైజయంతి మూవీస్ అధినేత అశ్వనీదత్ 25 లక్షల రూపాయిలకు ఏపీకి విరాళంగా ప్రకటించారు. ఆ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. తెలుగు రాష్ట్రాలకు కోటి రూపాయిలు విరాళం ఇచ్చారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. 'రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరుగుతున్న వరద భీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. అతి త్వరగా ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు కోలుకోవాలని నేను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. వరద విపత్తు నుంచి ఉపశమనం కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తీసుకొనే చర్యలకు సహాయపడాలని నా వంతుగా.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల ముఖ్యమంత్రి సహాయ నిధికి చెరొక 50 లక్షల రూపాయిలు విరాళంగా ఇస్తున్నాను' అని ట్విట్టర్‌లో ఎన్టీఆర్ ప్రకటించారు. మరోవైపు.. వరద భాదితుల సహాయార్థం ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు విశ్వక్ సేన్ రూ. 5 లక్షల విరాళంగా ప్రకటించారు. ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా, విపత్తు ముంచెత్తినా... తమ వంతు సాయం చేయడానికి తెలుగు చలన చిత్ర పరిశ్రమ ప్రముఖులు ఎల్లప్పుడూ ఓ అడుగు ముందు ఉంటారు. మాటల మాంత్రికుడు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్... ఆయనతో వరుసగా సినిమాలు నిర్మిస్తున్న హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత సూర్యదేవర రాధాకృష్ణ (చిన బాబు), సూర్యదేవర నాగవంశీ 50 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఏపీ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షలు ఇస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు.

### వరదసహాయక చర్యల్లో పోలీసుల

## పనితీరు భేష్

చాలా మందికి ఆహారం సమకూర్చారు.. దీంతో మహబూబాబాద్ జిల్లాలోని పోలీస్ అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సన్మానించి ప్రశంసించారు. మహబూబాబాద్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. అధికారులను అభినందించారు. సీతారాం తండాలో వరదల్లో చిక్కుకున్న వారిని ప్రజలను ఒడ్డుకు చేర్చడంలో కీలక భూమిక నిర్వహించిన మహబూబాబాద్ జిల్లాలోని సిరోల్ ఎస్.ఐ సిహెచ్ నగేష్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. సహాయక చర్యల్లో ప్రధాన పాత్ర వహించిన పోలీసులను రేవంత్ రెడ్డి ప్రశంసించారు.

అనంతరం, వరద నీటితో కేసముద్రం ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో కేసముద్రం, మహబూబాబాద్ టౌన్ రైల్వేస్టేషన్ లో రైలు నిలిచిపోయి ప్యాసెంజర్లు ఇబ్బంది పడకుండా తినడానికి ఆహారంతో పాటు వాటర్ బాటిల్స్, బిస్కెట్ పాకెట్స్ సమకూర్చిన సీఐలను ముఖ్యమంత్రి సన్మానించారు. రైల్వే స్టేషన్ లో ఉన్న 5300 మంది ప్రయాణికులను కాజీపేటకు తరలించిన రూరల్ సీఐ సరవయ్య, టౌన్ సీఐ దేవేందర్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించారు. ాభారీ వర్షాల్లో ఇబ్బందులు పడ్డ బాధితులను ఆదుకునేలా చర్యలు చేపట్టిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను, రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి సన్మానం అందుకున్న ఎస్ఐ నగేష్ సిఐలు సర్వయ్య, దేవేందర్ లను డిజిపి డాక్టర్ జితేందర్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ ప్రశంసించారు. విధి నిర్వహణలో పలువురికి ఆదర్శంగా నిలిచారని వారిని కొనియాడారు.

## వరదలతో కొండెక్కిన కూరగాయల ధరలు

### పెరిగిన ధరలతో సామాన్యులకు చుక్కలు

### కిలో రూ. 500కు చేరిన వెల్లుల్లి ధరలు

హైదరాబాద్,సెప్టెంబర్3: భారీ వర్షాలతో కూరగాయల ధరలు మరోమారు అమాంతం పెరిగాయి. ఎక్కడా కూరగాయల ధరలు అందుబాటులో లేవు. ప్రధానంగా అల్లం వెల్లుల్లి, ఉల్లిపాయల ధరలు మరోమారు మంటపెడుతున్నాయి. వెల్లుల్లి ఏకంగా 500 రూపాయలకు కిలో అంటున్నారు. అల్లం 200కు చేరుకుంది. ఇకపోతే ఉల్లిపాయలు 60కి అమ్ముతున్నారు. వరద ప్రాంతాల్లో అసలు కూరగాయలు, నిత్యావసర వస్తువులు దొరకడం లేదని ప్రజలు వాపోతున్నారు. రవాణా సదుపాయాలు సరిగా లేకపోవడం వల్లనే కూరగాయల ధరలు పెరుగుతున్నాయని కూరగాయల వ్యాపారులు అంటున్నారు. ఆటోలు, ట్రాలీల్లో ఎక్కువ ధరలు చెల్లించి తీసుకుని రావాల్సి వస్తోందని అన్నారు. వర్షాల కారణంగా దిగుబడులు తగ్గాయని వాపోతున్నారు. పెట్రో ధరల ప్రభావంతో రవాణా సౌకర్యాలు పూర్తిస్థాయిలో మెరుగుపడలేదు. ఇప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనలేదు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగిపోవడంతో వాహనాలకు సైతం అధికంగా వెచ్చించాల్సి వస్తున్నది. అలాగే మార్కెట్లలో కూలీలు సైతం అందుబాటులో ఉండడంలేదు. పక్క రాష్ట్రాల నుంచి వచ్చే కూరగాయల వాహనాలకు గతంతో పోలిస్తే 3వేల నుంచి 4వేల దాకా అదనంగా ఖర్చుచేయాల్సి వస్తున్నదని అమ్మకందారులు చెబుతున్నారు. కూరగాయల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోవడంతో అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడింది. ఏది కొందామన్నా వందలు రూపాయలు వెచ్చించాల్సి రావడంతో కొనుగోలు చేసేందుకు వినియోగదారులు భయపడుతున్నారు. 20 రోజుల క్రితం

వరకు రోజుకు రెండు క్వింటాల్‌కు పైగానే టమాటలు అమ్మే వ్యాపారులు నేడు క్వింటాల్ కూడా అమ్మడం లేదని చెబుతున్నారు. వరదలు తగ్గి కొత్తగా వేసిన పంటలు చేతికందే వరకు ఇదే పరిస్థితులు ఉండవచ్చునని తెలిపారు. కూరగాయల ధరలు కొండెక్కాయి. రెట్టింపు రేట్లు పలుకు తున్నాయి. కొన్నింటి ధరలు ఏకంగా చికెన్‌ను మించి పోతున్నాయి.. ఇటీవల కురిసిన భారీ వర్షాలు పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఒక్కసారిగా దిగుబడి తగ్గడం, డిమాండ్ పెరగడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. ఏది కొందామన్నా కిలోకు వందకు పైనే పలుకుతున్నాయి.. కొన్నయితే ఏకంగా 150 నుంచి 200కు చేరాయి. వారం రోజుల్లనే రేట్లు అమాంతం పెరిగి వినియోగదారులకు చుక్కలు కనబడుతున్నాయి. ఇప్పటికే వర్షాల ధాటికి చితికిపోయిన పేదలను ఈ ధరలు మరింత భయపెడుతున్నాయి. రాష్ట్రం, ఇతర రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కూరగాయల పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. పెద్ద మొత్తంలో తోటలు దెబ్బతిన్నాయి. దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు సైతం తీవ్రంగా నష్టాలపాలవుతున్నారు. మన రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడులో కుండపోతగా కురిసిన వర్షాలతో దిగుమతులు తగ్గిపోయాయి. ముఖ్యంగా మన మార్కెట్‌కు టమాట, ఉల్లిగడ్డల రాక తగ్గిపోవడంతో వీటి రేట్లు ఆకాశాన్నంటు తున్నాయి. ఇటీవల కాలంలో ఇంధన ధరలు సైతం రికార్డు స్థాయికి చేరడంతో వాహన రవాణా చార్జీలు పెరిగి అంతిమంగా కూరగాయల ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి.




### ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు

## కాల్పులు

చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతాబలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి. ఉదయం 10.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 29న నారాయణపుర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టు దళాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. తాజా ఘటనతో కలిపి ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ఎదురుకాల్పుల ఘటనల్లో 154 మంది మావోయిస్టులు మరణించారని పోలీసులు వెల్లడించారు.

## తెలంగాణ ఉద్యోగుల ఉదారత

ఉదయం కీలక ప్రకటన చేసింది. జేఏసీ ప్రకటించిన మొత్తం కాగా.. విరాళం ప్రకటించిన వారిలో ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షన్‌దారులు ఉన్నారు. వీరంతా ఒకరోజు తమ జీతంను.. సెప్టెంబర్ నెల జీతం నుంచి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ మేరకు జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి ఓ ప్రకటన రిలీజ్ చేశారు. తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ తెలిపింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అతిపెద్ద విపత్తుగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ భావించిందని లచ్చిరెడ్డి మీడియాకు వెల్లడించారు. ఉద్యోగుల ఉదారతకు సామాన్య ప్రజలు, వరద బాధితులు, పలు రంగాల ప్రముఖులు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.

### పెన్‌గంగ ప్రాంతంలో మంత్రి శ్రీధర బాబు పర్యటన

పరిశ్రమను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట ఎమ్మెల్యే తో పాటు కలెక్టర్, ఎస్పీ గౌష్ ఆలం, కాంగ్రెస్, భాజపా శ్రేణులు ఉన్నాయి. ఇదిలావుంటే బోథ్ ఎమ్మెల్యే అనిలాజాదవ్ మంగళవారం మండలంలో పర్యటించారు. అర్లి-టి గ్రామ శివారులో నీటమునిగిన పంటచేలను పరిశీలించారు. ఇందుకోసం వాగుదాటి పంటచేలకు వెళ్లి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీట మునిగిన పంటలకు ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో రైతుల వారీగా పంటలను పరిశీలించి జాబితాను రూపొందించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో తిరిగారు. ప్రజలను పలకరిస్తూ సమస్యలపై ఆరాతీశారు. కప్పర్ల ఎక్స్ రోడ్డు సమీపంలో లోతట్టు వంతెనను పరిశీలించి రాకపోకలు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్బి అధికారులను కోరతామన్నారు. దనోరలో మృతిచెందిన మేకల నారాయణ కుటుంబీకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ నాగయ్యయాదవ్, మాజీ జడ్పీటీసీ సుధాకర్, నాయకులు లస్మన్న, సంజీవరెడ్డి, గోవర్ధన్ యాదవ్, రాకేష్, ఉల్లాస్, నరేందర్, కల్చాప్, గంగయ్య, కపిల్, అఫ్రోజ్, నితిన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

### వరద నష్టాలను అంచనా వేయండి

**హైదరాబాద్,సెప్టెంబర్3(అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వలన జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను ఈ వారాంతంలోగా సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. వర్షాలు, వరదల వలన జరిగిన నష్టం అంచనా వేయడం పై నేడు సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్ ఓ డీ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డీజీపీ డా.జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ రావు, రవీ గుప్తా, వికాస్ రాజ్, అర్వింద్ కుమార్, ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, నవీన్ మిట్టల్, కార్యదర్శులు రాహుల్ బొజ్జా, రఘునందన్ రావు, లోకేష్ కుమార్, రోనాల్డ్ రోస్, ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ఇప్పటికీ అనేక జిల్లాల్లో వరదలు, వానలు తగ్గుముఖం పట్టలేదని అన్నారు. జరిగిన నష్టాన్ని వెంటనే అంచనా వేయడానికి సంబంధిత శాఖల బృందాలను క్షేత్ర స్థాయికి పంపి, తగు జీపీఎస్ కోఆర్డినెట్ లతో సహా సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ప్రతీ జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలు వెంటనే సమర్పించాలని అన్నారు. ఈ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సీఎండీ ముషారాఫ్ అలీ, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి లు కూడా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బుర రాజకీయాలు దారుణం

### మీడియా సమావేశంలో మండిపడ్డ సంపత్, మహేశ్

హైదరాబాద్,సెప్టెంబర్3: బిఆర్ఎస్ బురద రాజకీయాలపై కాంగరెస్ మండిపడింది. ప్రజలు ఆదుకోవాలనే సోయి లేకుండా విమర్శలు చేయడం దారుణమని పేర్కొంది. విపత్కర సరిస్థితుల్లో బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు చేయొద్దని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. భారీ వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా కాంగ్రెస్ తమ ప్రభుత్వం, కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు ఇద్దరు రాజకీయ లబ్దికోసం విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాలు తిరగబడి చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. విపత్తుల్లో బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు చేస్తూ, ఫొటోలకు పోజులు ఇవ్వడాన్ని తెలంగాణ సమాజం హర్షించదని వార్నింగ్ ఇచ్చారు. బారీ వర్షాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారని గుర్తుచేశారు, కేంద్రం పెద్దమనసుతో రాష్ట్రానికి నిధులు విడుదల చేయాలని సంపత్ కుమార్ కోరారు. మంగళవారం గాంధీభవన్‌లో సంపత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మరొకసారి ఏఐసీసీ కార్యదర్శిగా తనకు అవకాశం ఇచ్చినందుకు అగ్రనాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 11 ఏళ్లుగా భారతదేశ మూల సూత్రాలకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని విమర్శలు చేశారు, మోదీ నియంతృత్వ చర్యలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ఎలాంటి కార్యాచరణ చేపట్టాలనే విషయంపై సుదీర్ఘ చర్చ జరిగిందని చెప్పారు. ఆరునెలలకు ఒకసారి రాష్ట్ర రాజకీయాలపై సమీక్ష చేస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని సంపత్ కుమార్ తెలిపారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతం దిశగా విప్లవాత్మక మార్పులు చేపట్టినట్లు సంపత్ కుమార్ వెల్లడించారు. ఏఐసీసీ కమిటీలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఏఐసీసీ కార్యాలయంలో ఈరోజు(మంగళవారం) సమావేశం జరిగిందని చెప్పారు. కొత్తగా ఎన్నికైన ఏఐసీసీ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీల సమావేశం జరిగిందని... ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై చర్చించినట్లు వివరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత ముమ్మరంగా ప్రజలకు చేరువ చేసి రాహుల్ గాంధీని ప్రధానిని చేసే దిశగా తమ కార్యాచరణ ఉండబోతుందని సంపత్ కుమార్ స్పష్టం చేశారు. ఇదిలావుంటే భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలమయ్యిందని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ వున్నారని ప్రశ్నించారు. ప్రజలకు భరోసా ఇస్తూ సర్కార్‌కు సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉండగా, కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని మండిపడ్డారు. ప్రతిపక్ష పాత్ర పోషించకుంటే ఎలా ? అంటూ నిలదీశారు. రాజకీయాలను పక్కన పెట్టి సాయం చెయ్యాల్సిన సోయి లేదా అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ఏ ఫామ్ హౌస్‌లో పడుకున్నారో ప్రజలు తెలుసుకునే పనిలో ఉన్నారన్నారు. మొన్నటి వరకు కవిత బెయిల్ కోసం కష్టపడ్డారు తండ్రి ఫామ్ హౌస్‌లో ఉంటే కేటీఆర్ ఇగ్లాండ్‌లో రిలాక్స్ అవుతున్నడు. ఇంగ్లాండ్‌లో విహార యాత్రలో ఉండి సోషల్ మీడియాలో ట్వీట్ చేస్తున్నారు. కేటీఆర్ సోషల్ రెస్పాన్సబులిటీ మరిచి సోషల్ ట్వీట్‌లు పెడుతున్నారు' అంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ వరద బాధితులను ఆదుకోడానికి రోడ్డు మార్గంలో వెళ్లి పర్యటిస్తున్నారని అన్నారు. నాలుగు రోజులుగా సీఎం, మంత్రులు వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. కేటీఆర్‌కు హెలికాప్టర్‌ల సోకులు తప్ప మరేం లేదని విమర్శించారు. పసలేని ట్వీట్లు పెడ్తూ కేటీఆర్ విమర్శలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు వరద సాయం చేస్తానని చెప్పి అన్ని ఎగొట్టారన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా కట్టకుండా రైతులను మోసం చేసిన మొనగాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రాజ్ భవన్ ముందున్న ఎంఎస్ మక్తా నీటమునిగిన కేసీఆర్ గడపదాటి బయటికి రాలేదన్నారు. కేంద్రంతో కూడా సీఎం రేవంత్ మాట్లాడి ఆర్థిక సాయం కోరారని తెలిపారు. కొన్ని పేపర్లో అడ్డగోలుగా వార్తలు రాస్తున్నారని... వాస్తవాలకు దూరంగా వార్తలు వస్తున్నాయన్నారు. ఏపీలో జగన్‌కు 11 సీట్లు మాత్రమే వచ్చాయని.. అయినా జగన్ ప్రజల్లో ఉన్నారన్నారు. ఇక్కడ కేసీఆర్‌కు 39 సీట్లు వచ్చినా.. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమై ఉన్నారన్నారు. ఇంత విపత్తు వచ్చినా కేసీఆర్, కేటీఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సంపాదించుకున్న సొమ్మును దాచుకునే పనిలో బీఆర్ఎస్ నేతలున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరు పనిచేయాలని తెలిపారు. సర్కార్‌కు సపోర్ట్ చేయాలన్నారు. 'సిటీ ఆఫ్ లేక్స్ అంటేనే హైదరాబాద్. మోకీలలో విల్లాలు నీట మునిగినయ్. హైడ్రా న్యాయంగా పనిచేస్తుంది. హైడ్రాకు మేము పూర్తి సపోర్ట్ చేస్తున్నాం' అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు.

# చెయ్యి గుర్తుకి ఓటు వేసిన పాపానికి అదే చేత్తో రైతులను నట్టేటా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!


– బీజేపి ధర్నా కార్యక్రమంలో  కందుల సంధ్యారాణి





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 3  పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పంట రుణం మాఫీ చేయ్యాలని డిమాండ్ చేస్తూ రామగుండం ఎమ్మార్వో కార్యాలయం ముందు మంగళవారం రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. రాజీవ్ రహదారి పక్కన బి పవర్ హౌస్ గడ్డ వద్ద ఎమ్మార్వో కార్యాలయం ముందు బైఠాయించారు. బిజెపి నాయకులు కార్యకర్తలు సుమారు గంట సేపు నినాదాలు చేశారు. రైతుల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపు రాజీవ్ రహదారిపై బైఠాయించారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..ఎద్దు ఏడిసిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్ర లో లేదని అన్నారు.చెయ్యి గుర్తుకి ఓటు వేసిన పాపానికి అదే చేత్తో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు...ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల వరకు రుణమాఫీ రైతులందరికీ చేస్తాం అని చెప్పి, ఇప్పుడు 13 కొర్రీలు పెట్టీ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని, దాదాపు 50లక్షల మంది అర్హులైన రైతులు ఉంటే 20లక్షల మందికి కూడా రుణ మాఫీ చేయలేదన్నారు. దేవుని నెత్తి మీద చెయ్యి పెట్టీ ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తాం అని ఒట్లు వేసి ఇప్పుడు రైతుల కడుపు మీద కొట్టడం జరిగిందనీ గుర్తుచేశారు..బడ్జెట్ లో ఆర్భాటంగా 31000 కోట్లు పెట్టీ అసలుకు వచ్చేసరికి కొసరు 17000 కోట్లు మాత్రమే మాఫీ చేసాము అని ప్రభుత్వం చెప్తుంది. రైతులు అంటేనే కాంగ్రెస్ కి చిన్నచూపు. రుణమాఫీ లేదు, రైతు బంధు 15000 కాదు కనీసం 10వెలు కూడా అర్హులకు రావట్లేదన్నారు.రైతు పంట భీమా పథకం ఊసు లేదని, వడ్లకు క్వింటాల్ కి 500 బోనస్ ఇవ్వలేదని ఇలా ప్రతి అంశం లో రైతుని మోసం చేయాలి అని కాంగ్రెస్  కంకణం కట్టుకున్నదని తెలిపారు.
కాంగ్రెస్ కేవలం హైడ్రా పేరు చెప్పి హైదారాబాద్ చుట్టే తిరుగుతుందన్నారు. మరి మిగితా జిల్లాల ప్రజలు అంటే పట్టింపు లేదా? ఇది ప్రజా పాలన కాదు దగా పాలన అని ఎద్దేవా చేసారు.తక్షణ చర్యలు తీసుకొని రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఈ నిరసన కార్యక్రమాలు కాస్త ఉద్యమ కార్యాచరణగా రూపుదిద్దుకుంటాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కందుల సంధ్య రాణీ, ఓబీసీ మోర్చ  రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ, బోడకుంట సుభాష్,  కోమల మహేష్,




కొండపర్తి సంజీవ్,బీజేపీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, బాణాల స్వామి, కోదూరి రమేష్, గోపగాని నవీన్ గౌడ్, అందే రాజ కుమార్ , బుంగ మహేష్, మామిడి వీరేశం, గుర్రం సురేష్, కన్నూరు భాస్కర్, కుర్ర రాజేందర్, ఈదునూరు చిరంజీవి,పల్లికొండ నర్సింగ్, తడగొండ నర్సయ్య, సిలివేరు అంజి, మాడ ప్రభాకర్ రెడ్డి, బోడకుంట మల్లేష్, బొడ్డు రాజమల్లు, లగిషెట్టి తిరుపతి, కందుల కిషన్, కొల్లూరి లచ్చన్న, రాజేష్ నాయక్, భాగ్య  తదితరులు పాల్గొన్నారు...

# మహిళల భద్రతే షీ టీం ప్రధాన  లక్ష్యం..

**ఎలాంటి సమస్య ఉన్న సంప్రదించండి**
**మీ రక్షణ.. మా బాధ్యత.. :  పోలీస్ కమిషనర్  ఎం.శ్రీనివాస్  ఐపిఎస్.**



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తునట్లు  రామగుండం పోలీస్ కమిషనర్  ఎం.శ్రీనివాస్  ఐపిఎస్., (ఐజీ )  తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు  షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో ,స్కూల్స్ ,కాలేజీ లలో  ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, QR code, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700  కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఆగష్టు నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం కి  మొత్తం 09 పిర్యాదులు రావడం జరిగింది అందులో 07 పిర్యాదులు పెద్దపల్లి మరియు మంచిర్యాల షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. 02 పిటిషన్ లు పెద్దపల్లి, మంచిర్యాల  షీ టీం వారికీ వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది 01 పిర్యాదుకు సంబందించి బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కి తదుపరి విచారణ నిమిత్తం పంపించి విచారణ అనంతరం 01 ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. 08 పిటిషన్ లో తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 57 షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో –28, మంచిర్యాల జోన్ పరిదిలో – 29 అదేవిధంగా 204  హాట్ స్పాట్స్  విజిట్ అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో –114, మంచిర్యాల జోన్ పరిదిలో – 90 మరియు %ణవఎశీఎ% ఆపరేషన్స్ నిర్వహించడం జరిగిందనీ పోలీస్ కమిషనర్ వివరించారు.

## ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల నిరసన..



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ విద్యుత్తు ఉద్యోగుల సంఘం జేఏసీ పిలుపుమేరకు మంగళవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని అలుగునూర్ లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ డివిజన్ సెక్రటరీ ఇల్లందుల రత్నం మాట్లాడుతూ వివాదాస్పదమైన ఆర్డర్లను రద్దు చేస్తూ, కాన్ సీక్వెన్షియల్ సీనియారిటీని కొనసాగించాలన్నారు. అర్జెన్ల డిమాండ్స్ కన్వర్షన్స్, ఏపీ ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింహచలం, లైన్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య, లైన్ మెన్,ఏఎల్ఎం లు,శివోన్, శ్రీనివాసు, జేఎల్ఎం, రాజు  పాల్గొన్నారు.

## అనారోగ్యంతో  మహిళల మృతి



**మహబూబాబాద్ జిల్లా/గంగారం/సెప్టెంబర్ 3 (అక్షరం న్యూస్)**


కొత్త గూడ మండలం లోని జంగావానిగూడెం (రాంపూర్) చెందిన ఈక ఎల్లమ్మ  వయస్సు 60 అనారోగ్యం తో ఇంటి దగ్గర చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 10 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## ఏజెన్సీ ప్రాంతంలో మంత్రి సితక్క పర్యటన



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్ 3(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సితక్క సోమవారం సందర్శించారు ఇటివల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి సితక్క తన పర్యటనలో భాగంగా మండలం లో పర్యటించారు ఈసందర్భంగా ఆశ్రమ బాలికల హాస్టల్ తయారు చేస్తున్న వంటలను పరిశీలించి రుచి చూసారు తరగతి గదులు డార్మెటరీ హాల్ ను పరిశీలించారు ఈసందర్భంగా ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థి నులతో మాట్లాడిన మంత్రి సితక్క ఆశ్రమ పాఠశాలకు అందుతున్న సేవలు అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా ఆశ్రమ పాఠశాల నిర్వహణ లకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం కొత్త గూడ శివారు గుంజేడుముసలమ్మ వాగు దాటే ప్రయత్నం లో ప్రమాదానికి గురై పోలీసుల సహకారంతో ప్రాణాలతో బయట పడ్డ గంగారం గ్రామానికి చెందిన చుంచ శివ ను కూడా మంత్రి సితక్క పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి తెలుసుకున్నారు మంత్రి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



## వర్షానికి కూలిన గోడలు తప్పిన ప్రాణ నష్టం



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ సెప్టెంబర్ 3 (అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని బాధిత కుటుంబానికి అదుకోని ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయాలని వేడుకొలు మూడు రోజులనుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలంలోని లడాయిగడ్డ గ్రామానికి చెందిన అర్వపల్లి వీరన్న బాధితుడు చెందిన మట్టి గోడలుసోమవారం రాత్రి  కూలిపోయింది.  ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగాలేదని పెను ప్రమాదం నుండి బయట పడ్డారని బాధితులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు గుర్తించి తనకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## శిథిలావస్థకు చేరి బలహీనంగా మారిన రాగినేడు కల్వర్టు

**ప్రమాదంలో కల్వర్టు... భయపడుతున్న ప్రయాణికులు**



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి రాగినేడు రోడ్డులో కల్వర్టు ఒక్కటొక్కటిగా కూలిపోతున్నాయి.రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లపైకి నీరు రావడంతో కల్వర్టు పైన ఉన్న రోడ్డు కొట్టుకపోయింది. గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు  పడుతున్నారు. దశాబ్దాల క్రితం నిర్మితం కావడం, ఏళ్ల తరబడి నిర్వహణ కొరవడడంతో రోడ్ డ్యాం బలహీనంగా మారింది. సామర్థ్యానికి మించి అధిక బరువుతో భారీ వాహనాలు వెళుతుండడం, కల్వర్టు ప్రమాదకరంగా మారి  కుంగి, కూలిపోతుంది. దీంతో వాహనాల రాకపోకలను ప్రమాదంగా మారింది. ప్రమాదాలు జరగక ముందే.. త్వరగా నూతన కల్వర్టు నిర్మించాలని వాహనదారులు గ్రామస్తులు కోరుతున్నారు.

## రైల్వే స్టేషన్లు అభివృద్ధికి ఎంపీ కి వినతి పత్రం ఇచ్చిన ఐలయ్య యాదవ్



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 03(అక్షరం న్యూస్)**

పార్లమెంటు సభ్యులు గడ్డంవంశీకృష్ణకు ఓదెల మండలం కేంద్రంలో ఉన్న రైల్వే స్టేషన్లను అన్ని అంగులాలతో అభివృద్ధి చేయాలని మంగళవారం కొలనూరు గ్రామంలో వినతి పత్రం ఇచ్చిన గుండేటి ఐలయ్య యాదవ్మండలం కొలనూరు రైల్వే స్టేషన్ లో రైలు ఆగేవిధంగా అదేవిధంగా , ఆజ్ని ఎక్స్ప్రెస్, కాగజ్నగర్ ఎక్స్ప్రెస్,  కరీంనగర్ తిరుపతి ఎక్స్ప్రెస్ రైళ్ల ప్రయాణికుల సౌకర్యం కోసం ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలని మరియు కొలనూరు రైల్వే గేటు వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మరియు ఓదెల , పొత్కపల్లి రైల్వే స్టేషన్ స్టేషన్ కూడా  అభివృద్ధి చేపట్టాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు కొలనూరు రైల్వే గేటు వద్ద కలిసి శాలువాతో సన్మానించి వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తో కలిసి ఓదెల మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు రైల్వే అభివృద్ధిపై పార్లమెంట్లో చర్చిస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తూచా తప్పకుండా నెరవేరుస్తారని అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సతీష్ ,సామ రాజేందర్,పలకల సాగర్ ,అల్లువెల్లి రవీందర్,జంగం కొంరయ్య,గాజుల శివశంకర్ ,ఆసరా పెద్దఎర్రయ్య,కోమర్ల మధుసూదన్,జంగ రాయమల్లు,బోయిని షేరాలు,తిరుపతి రెడ్డి,బైరి స్వామి,దొడ్డే స్వామి ,రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## భారీ వర్షానికి కూలిన ఇళ్ళు తప్పిన ప్రమాదం

**శిథిలావస్థలో ఉన్న ఇండ్లను వెంటనే తొలిగించాలి**
**మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి కమిషనర్ ఆకుల వెంకటేష్**

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి ఇండ్లను పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి మరియు కమిషనర్ ఆకుల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా 33వ వార్డులోని వైద్యుల చక్రపాణికి సంబంధించిన శిథిలావస్థలో ఉన్నటువంటి ఇల్లు కూలిపోవడం జరిగిందని కొద్దిపాటి సమయంలో ప్రమాదం తప్పిందని ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణనష్టం జరగలేదని అన్నారు అందువల్ల అటువంటి ఇండ్లు ఏమైనా ఉంటే మున్సిపల్ సిబ్బందికి హెల్ప్ లైన్ నంబర్ ??63031 27484 ఫోన్ చేసి తెలియజేసిన మున్సిపల్ జేసీబీ ద్వార కూల్చివేయడం జరుగుతుందని అన్నారు ఎలాంటి నష్టాలు జరగకుండా మున్సిపల్ వారికి సహకరించలని కోరారు అలాగే వర్షాల కారణంగా విషజ్వరాలు ప్రబలకుండా ఇంట్లో వర్షపునీరు నిల్వలేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ మున్సిపల్ సిబ్బంది వెంకటేష్ శంకర్ భూమేష్ తదితరులు పాల్గొన్నారు



# యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ పనులు..

**ముందస్తు చర్యల వల్ల మూడు వేల మందిని రక్షించాం...**
**రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలు..**
**వరద ప్రాంతాలల్లో ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రావద్దు..**
**రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**







**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్)**

తిరుమలయపాలెం / ఖమ్మం రూరల్ : కష్ట కాలంలో ఉన్న ప్రజలను కాపాడుకునేందుకు వరద ప్రభావిత ప్రాంతాలల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ పనులు చేపట్టాలని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలు సహాయక చర్యలపై ఒకవైపు తన నియోజక వర్గం పాలేరులో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తూనే మరోవైపు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితులను మంగళవారం ఆయా జిల్లా కలెక్టర్లతో టెలిఫోన్ లో సమీక్షించారు. పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం మండలాలల్లో పర్యటించారు. గంట గంటకు హైదరాబాద్ లోని విపత్తుల నిర్వహణ విభాగం అధికారులతో మాట్లాడుతూ అప్రమత్తం చేస్తూ వారికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీచేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు కొనసాగించాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ విభాగంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు వస్తున్న ఫిర్యాదులు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగితెలుసుకున్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పూర్తి వివరాలను జిల్లాల నుంచి తెప్పించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 117 గ్రామాలలో 67 వేల మంది భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభావితమయ్యారని, ఇందులో ఒక ఖమ్మం జిల్లాలోనే 49 వేల మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి 10,538 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలవల్ల 3039 మందిని రక్షించుకోగలిగామని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఇప్పటి వరకు 44 ఇండ్లు పూర్తిగా దెబ్బతినగా 600 ఇండ్లవరకు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అయితే ఇండ్లు పూర్తిగా కోల్పోయిన వారికి కొత్తగా మంజూరుచేయాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మతులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 51 బ్రిడ్జిలు, 249 కల్వర్ట్స్, 166 ట్యాంక్ లు దెబ్బతిన్నాయని, 13,342 జీవాలు మృతి చెందాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలల్లో ఆహారం త్రాగునీరుకు ఏలోటు లేకుండా అందించాలని ఆదేశించారు. వరద భాదితులు ఎదురు చూడవలసిన పరిస్థితులు కల్పించకుండా సమహాయానికి ఆహారాన్ని అందించాలన్నారు.

వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అసలైన సవాలు ఇప్పుడు ఎదురవుతుందని మానవీయ కోణంలో సహాయ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, పసిపిల్లలు, దివ్యాంగుల విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరికొన్ని రోజులు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండాలని, నష్ట పోయిన వారందరిని ఆదుకొంటూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ మళ్లీ సాధారణ జీవితం గడిపేలా చరవేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గడంతో వరదలు తగ్గుముఖం పట్టి బురదమయమైన ప్రాంతాలల్లో అంటువ్యాదులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

# వరద ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షిస్తున్న ఖమ్మం ఎంపీ..

**ఉదయం నుంచి రాత్రి దాకా నగరం, ఖమ్మం రూరల్ మండలాల్లో విస్తృత పర్యటన ..**
**కలెక్టర్, సీపీ, అగ్నిమాపక శాఖ డీజీలతో మాట్లాడి పలు సూచనలు ..**
**ఎంపీ చొరవతో ఫైరింజన్ల ద్వారా అనేక ప్రాంతాల్లో బురద తొలగింపు చర్యలు షురూ.**





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:జిల్లా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యలను ముమ్మరం చేయిస్తున్నారు. మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తో కలిసి ఉదయం నగరంలోని కవిరాజ్ నగర్ లో ఇంటింటికీ తిరిగి వారి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. వీధుల్లో, ఇళ్ల ఆవరణలో బురద పేరుకుపోయి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలపగా.. వెంటనే అగ్నిమాపక శాఖ డీజీ వై. నాగిరెడ్డి తో ఫోన్లో మాట్లాడి ఫైరింజన్ల ద్వారా.. బురద తొలగింపు పనులు చేయించాలని సూచించారు. దీంతో వెనువెంటనే ఫైరింజన్లు అక్కడికి చేరుకోగా .. సిబ్బంది పనులు మొదలెట్టారు. జలగంనగర్, తదితర ప్రాంతాల్లో కూడా ఈ మేరకు బురద తొలగింపు కొనసాగుతోంది. ఆ తర్వాత కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో స్వయంగా మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైతే వరద ప్రభావం లేని ప్రాంతాల నుంచి పారిశుద్ధ్య సిబ్బంది, చెత్త తరలింపు వాహనాలు, వాటర్ ట్యాంకులు రప్పించాలని ఆదేశించారు.

ఖమ్మం రూరల్ మండలంలో..: కస్నా తండా, వాల్యా తండా, తీర్థాల లలో పర్యటించారు. బురదలోనే ఇంటింటికీ తిరిగి.. పరిస్థితి తెలుసుకున్నారు. వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసారు. అండగా ఉంటామని అభయం ఇచ్చారు. వరద ఉధృతికి కొట్టుకుపోయిన ములకలపల్లి వంతెన, దెబ్బతిన్న పంటలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు.

విపక్షాల వ్యాఖ్యలు సరికాదు..

ఒక్కసారిగా వరద పెరిగి మున్నేరు, ఆకేరు, పాలేరు పొంగిపొర్లగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరీవాహక ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టిందని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. జిల్లా మంత్రులు, తాను, అధికార యంత్రాంగం అంతా.. నిరంతరం వరద బాధితుల కోసం శ్రమించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కూడా వచ్చి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో కేవలం రాజకీయ లబ్ధి కోసమే విపక్షాల వారు.. తప్పుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, యువజన నేత ఉత్తేజ్ నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 లక్షలకు పైబడిన రుణాలపై రైతుల నిరసన



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -03(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులు నిరసన తెలిపారు. సర్వర్ డౌన్ కావడంతో రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది అని రెండు లక్షల పైన ఉన్న వారి రుణ మాఫీ పై అటు వ్యవసాయ ఇటు బ్యాంకు వారి వద్దకు వెళ్లి అడుగుతే పొంతన లేని సమాధానం చెపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రుణ మాఫీపై మాకు ఎలాంటి విధి విధానాలు రాలేవని చెబుతున్నారని తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్‌రెడ్డి సర్కార్ రెండు లక్షల రైతు రుణమాఫీ పథకం అమలు చేసింది. మ్నొత్తం మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. అయితే.. రేషన్ కార్డు లేకపోవటం, ఆధార్ కార్డులో తప్పులు, పట్టాదార్ పాస్‌బుక్స్‌లోని పేరుతో సరిగా లేకపోవటం లాంటి కారణాలతో కొందరు రైతులకు రుణమాఫీ జరగలేదు. అలాగే.. రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ కాలేదు. దీనిపైనా ఆయా రైతులు ఆందోళన చెందుతున్నారు. అర్హతలు ఉన్నా రుణమాఫీ కాలేదంటూ కొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమం లో బొమ్మెల ఎల్లారెడ్డి, ఈర్ల కనకయ్య బిల్లం స్వామి చింతల దేవరాజు, చిగురు మహేష్, చిగురు చంద్రయ్య, ఎండి సేఫ్రుద్దీన్, భామగారి నవీన్, సోమరిపేట కుంటయ్య, జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు . అయితే దీనిపై ఇటీవల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తుందన్నారు. అందరికీ రుణమాఫీ జరుగుతుందని స్పష్టం చేశారు. రైతు రుణాలు మాఫీ కాని వారి సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్లలో గ్రీవెన్స్ పెట్టామని చెప్పారు. రుణమాఫీ కానివారి లిస్ట్ కలెక్టరేట్‌లో ఇవ్వాలన్నారు. దీనితో రైతులు రెండు లక్షల పైన ఉన్న పైనగదును చెల్లించేందుకు చేతిలో డబ్బు లేక మిత్తికి తెచ్చుకుంటున్నారు. తీసుకున్న అప్పు మాఫీ చేయించుకునేందుకు కొత్త అప్పు చేయాల్సి వస్తున్నదని రైతులు వాపోతున్నారు.రుణమాఫీ రాని రైతులు ఇప్పటికే తీవ్ర ఆందోళనలో ఉండగా, ప్రభుత్వం కొర్రీల మీద కొర్రీలు పెట్టి మరింత ఇబ్బందుల పాలు చేస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. వ్యవసాయ అవసరాలకు రెండు లక్షలకుపైన రుణం తీసుకున్న వాళ్లు 2లక్షలకు పైన ఉన్న డబ్బును తిరిగి చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని తిరకాసు పెట్టడంతో రైతులు ఆగమాగం అవుతున్నారు .

## బంధన్ కల్ ఉర చెరువు మత్తడి సంబురం


**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -03(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం బంధన్ కల్ ఉర చెరువు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు నిండుకుండలా మారి మత్తడి దుంకుతుండడంతో బంధన్ కల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు చెరువులో నీరు సమృద్ధిగా ఉండడంతో పంటలకు ఎటువంటి లోటు ఉండదన్నారు. ఎక్కువగా వరిని పండిస్తున్నామని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు దీంతో పంట పొలాలకు నీరు అందుతుందని రైతులు, ఉపాధి దొరుకుతుందని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉర చెరువు లో నీరు ఉండడం వలన చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలలో భూగర్భ జలాలు పెరుగుతాయి అని, ఉర చెరువు కింద 100ఎకరాల కు ఆయకట్టు పారుతుంది అని గ్రామస్తులు తెలిపారు



## పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన..

**నాయకన్ గూడెంలో యాకుబ్ కుటుంబానికి పరామర్శ..**
**బుద్ధారంలో బ్రిడ్జి, రోడ్డు మరమ్మత్తుల కోసం ఆర్ అండ్ బి ఎస్ఈకి వినతి...**
**ఖమ్మం రూరల్ లోనూ బాధిత కుటుంబాలకు భరోసా..**





**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్)**

పాలేరు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు. భారీ వర్షాలకు అతలాకుతలమైన గ్రామాలను సందర్శించారు. కూసుమంచి మండలంలో నాయకన్ గూడెం, నర్సింహుల గూడెం, పెరిక సింగారం, కూసుమంచి గ్రామాలను, నేలకొండపల్లి మండలంలో బుద్ధారం, కట్టుకాచారం గ్రామాలను, ఖమ్మం రూరల్ మండలంలో జలగంనగర్, కరుణగిరి పరిసరా ప్రాంతాలను సందర్శించారు. వరద బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకన్ గూడెంలో వరదల్లో కొట్టుకుని పోయిన యాకుబ్ కుటంబాన్ని పరామర్శించారు. అతని భార్య ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించాలని అధికారులను కోరారు. నేలకొండపల్లి బుద్ధారంలో వర్షాలకు కొట్టుకుని పోయిన బ్రిడ్జి, రోడ్డు పనులను వీలైనంత త్వరగా మరమ్మత్తులు చేయించాలని ఫోన్ ద్వారా కోరారు. కట్టుకాచారంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టాలి

**ఆదేశించిన.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయంలో మున్నేరు వరద బాధితులకు కోసం నిత్యావసర సరుకులు, బట్టలు, దుప్పట్లు అందించేందుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. వరద సహాయక చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్ని ఆదేశించారు. అదనపు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి బురదను తొలగించాలని సూచించారు. అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతగా నిర్వహించాలని తెలిపారు. స్థానిక ప్రజలకు తాగునీరు, బోజనంతో పాటు ప్రత్యేకంగా పాలు అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డి.ఆర్.డి.ఏ, సన్యాసయ్య, రాయల నాగేశ్వరరావు, కమర్తపు మురళీ అధికారులు, తదితరులు ఉన్నారు.

## బియ్యం, సరుకులు అందజేసి. ప్రజలకు బాసటగా నిలిచి..

**కస్నాతండా, వాల్యాతండాల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన**
**వరదలకు ధ్వంసమైన ములకలపల్లి బ్రిడ్జి, దెబ్బతిన్న పంటల పరిశీలన**



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్: ఇటీవలి వరదలతో ఆకేరు ఉప్పొంగి.. ఇళ్లలోకి వరద చేరగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబుతో కలిసి కస్నాతండా, వాల్యాతండా ల్లో ఇంటింటికీ వెళ్లి.. పరిస్థితిని తెలుకున్నారు. ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి బాసటగా నిలిచారు. పలుచోట్ల బాధితులకు భోజనాలు అందజేశారు. ఆకేరు ఉధృతి ఒక్కసారిగా పెరిగి.. వరద ముంచెత్తిందని, కట్టు బట్టలతో బయట పడ్డామని స్థానికులు వివరించారు. ఈ సదర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..ధైర్యంగా ఉండాలని, అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయమిచ్చారు. వాల్యాతండా వద్ద కొట్టుకుపోయిన బ్రిడ్జిని, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ప్రభత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, యువజన నేత ఉత్తేజ్ నాయక్, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యుల పై జరిగిన దాడి హేయమైన చర్య..

**బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు**
**ఆకోజు సునీల్ కుమార్**
**వరద బాధితుల సహాయం కోసం వస్తే బురద**
**రాజకీయాలు చేస్తున్న అధికార పార్టీ..**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 3/ అక్షరం న్యూస్ : ఖమ్మం మున్నేరు వరదల సందర్భంగా నష్టపోయిన ప్రజలను సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవడానికి నిత్యవసర వస్తువులు అందించడానికి జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు. పువ్వాడ అజయ్ కుమార్ .సబితా ఇంద్రారెడ్డి. జగదీశ్ రెడ్డి కారుపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్ల దాడి చేయడానికి బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ప్రజా పాలన అని చెప్పుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై రాష్ట్రంలో ఎప్పుడు ఏదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయని వరదలు సర్వం కోల్పోయిన బాధితుల పరామర్శించడానికి వస్తే బిఆర్ఎస్ అగ్ర నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం చూస్తుంటే వరదను అడ్డం పెట్టుకొని బురద రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఈ సందర్భంగా ఆరోపించారు..మాజీ మంత్రివర్యులు పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంలో ఖండించాలని దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు..

## ప్రభుత్వ ఆసుపత్రి ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణా రావు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 3, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళ వారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అవుట్ పేషెంట్ల నమోదు ప్రక్రియను, పలు వార్డులతో పాటు ఓ.పి. వైద్య పరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగుల తో వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులను పలకరించి వారి ఆరోగ్య స్థితిగతులను , బాగోగులను తెలుసుకున్నారు. హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేసి హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి నుండి వివరాలు అడిగారు. ఈ సంధర్భంగాఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని శుభ్రతను పరిసరాల్లో కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు. రాబోయే రోజుల్లో హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రి లో జనరేటర్, ఈసీజీ ఇతరత్రా వైద్య సదుపాయాలను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత ...

### -ఆయాసం దగ్గు సంబంధిత మందులు లేవు.. ఎప్పుడు వస్తాయో తెలియదు అని బదులిచ్చిన ఫార్మసిస్ట్...

**భద్రాద్రికొత్తగూడెం,పినపాక,సెప్టెంబర్ 03(అక్షరంన్యూస్ ):**




పినపాక ప్రజలను ఒకవైపు డెంగ్యూ మహమ్మారి పీడిస్తుంది. మరోవైపు చిన్నపిల్లలు దగ్గు జలుబుతో సతమతమవుతున్నారు. దగ్గు జలుబు శారీరక నొప్పులతో మొదలై టైఫాయిడ్ డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలతో మన్యం ప్రజలు మంచం పడుతున్నారు. ఈ తరుణంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు సరిగా లేవని వినికిడి వినిపిస్తుంది.చిన్న పిల్లలకు దగ్గు సంబంధిత మందులు కూడా అందుబాటులో లేకపోవడం బాధాకరం.సిరప్స్ ఐపోయి 10 రోజుల పై బడినప్పటికీ ఎప్పుడు వొస్తాయో కూడా తెలియని పరిస్థితిలో అక్కడి సిబ్బంది ఉన్నారు.పినపాక హాస్పిటల్ కు నలుమూలల నుండి ఆయాసం, దగ్గు సంబంధిత వైద్యం కొరకు వచ్చిన ప్రజలకు మందులు లేవనడం తో అసంతృప్తి తో వెనుదిరిగి వెళుతున్నారు.పినపాక ప్రభుత్వ హాస్పిటల్ లో మందుల కొరతతో సేవలు అంతంత మాత్రంగానే ఉండడంతో వైద్యం కొరకు వొచ్చిన పేద ప్రజల పరిస్థితి ఏంటి అని పలువురు ప్రభుత్వ తీరు పట్ల విమర్శల వర్షం కురిపిస్తున్నారు.విష జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత ఏర్పడటం వల్ల అటు ప్రైవేటు వైద్యం చేయించుకోలేక పేదలకు సరైన సమయంలో వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి సమస్యకు త్వరగా పరిష్కారం చూపించగలరని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు -సభ్యత్వ నమోదు కార్యక్రమం



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని 46వ డివిజన్ కాకతీయ నగర్ లో దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన మొదటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కాకతీయనగర్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రావుల రాజేందర్ ముఖ్య అతిధిగా పాల్గొని ఇంటింటికి తిరుగుతూ బీజేపీ సభ్యత్వా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని రాజకీయ పార్టీలలో బీజేపీకి అత్యధిక సభ్యత్వం కలిగి ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్రం తోపాటు రామగుండం నియోజకవర్గం లో అత్యధిక సభ్యత్వం చేయించడమే లక్ష్యం అని వారు తెలిపారు జిల్లా బీజేపీ మాజీ ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,నాయకులు కొమ్మ శ్రీనివాస్,మామిడి సంపత్,అడ్డూరి రాజేష్,మంద శ్రీనివాస్,కుమ్మరి మల్లేష్,సల్ల వేణు రెడ్డి,దుబ్బసి లక్ష్మణ్,వడ్లూరి రాము, బొల్లా మోహన్,ఉప్పరి మల్లమ్మ,ఉమ రాణి,బొల్లా లక్ష్మి, రాజమ్మ,మల్లమ్మ పాల్గొన్నారు.

# ఎస్ఈని కలిసిన సింగరేణి కార్మికులు



**రామగిరి( పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్:**

సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ పరిధిలోని ఓసిపి టు లో సింగరేణి కార్మికులు ఎస్ ఇ ని మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.పిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకుల పరిచయ కార్యక్రమ ఓసిపి టు బేస్ వర్క్ షాప్ కు హెచ్ ఓ డి గా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్ ఎస్ ఈ ని మర్యాదపూర్వకంగా కలిసి డంపర్ డోజర్ సెక్షన్, కార్మికులు నాయకుల ను పరిచయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, ఆడెపు సురేష్ ఫోర్ మెన్, డి. మంగయ్య ఆఫీస్ ఇంచార్జ్,, ఎస్ బుచ్చయ్య మైన్స్ కమిటీ మెంబర్ , మెయింటెనెన్స్ ఇంచార్జ్, వెంకన్న యాదవ్, డంపర్ సెక్షన్ ఇన్చార్జ్ అంజన్న, సమ్మిరెడ్డి,ఎండి. యాకూబ్,అంజి,జె.మల్లారెడ్డి, ఎస్ శ్రీనివాస్,వెంకటేశం, శ్యామ్ సన్,బుర్ర సత్యనారాయణ,లక్ష్మీనారాయణ, సంజీవరావు, రమేష్,కృష్ణ, మధునయ్య, కొప్పుల స్వామి,రాములు,రొడ్డ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ అధ్యక్షులుగా దేవదాస్

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్**



నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా సుల్తానాబాద్ మండలం కోదురుపాకకు చెందిన సంకెనపల్లి దేవదాస్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు మహ్తాబ్ రాయ్ ఆదేశాలు జారీ చేశారు ఈమేరకు దేవదాస్ కు రాష్ట్ర అధ్యక్షులు సర్వేందర్ నియామక పత్రం అందజేశారు నాపై నమ్మకంతో పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు బి.సర్వేందర్ సహకరించిన గౌడ మంజులకు దేవదాస్ ధన్యవాదాలు తెలియజేశారు రాబోయే రోజుల్లో పెద్దపెల్లి జిల్లా కమిటీ పూర్తిస్థాయిలో నియమించేందుకు కృషి చేస్తానని హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ ను తన వంతుగా ముందుకు తీసుకు వెళుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు

## భారతీయులం శీర్షికతో యుద్ధశూరుడు పుస్తకం ఆవిష్కరణ



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్**

పెద్దపల్లి సంతోష్ నగర్ లోని గాడ్స్ చర్చ్ ఆధ్వర్యంలో పాస్టర్ యజ్ఞ ఎన్ లైట్ సొసైటీ వ్యవస్థాపకుడు పల్లె శాంతిరాజ్ రచించిన కవితల పుస్తకం యుద్ధశూరుడు చర్చి సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు కవి పల్లె శాంతిరాజ్ మాట్లాడుతూ ఈ పుస్తకంలో కేవలం బైబిల్ సంబంధించిన అంశాలే కాకుండా భారతీయులం అనే శీర్షికతో భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలుపడం జరిగిందని చెప్పాడు తన జీవితంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన వచ్చిన సందర్భాన్ని జ్ఞాపకం చేసుకుంటూ నేను చావను నేను జీవిస్తా అనే శీర్షికతో కవితను రాసినట్లు తెలిపాడు దేశంలో జరుగుతున్న అన్యాయం అక్రమాలపై దేవుడు యుద్ధశూరునిలా పనిచేయాలని ఆకాంక్షిస్తూ ఈ పుస్తకానికి యుద్ధశూరుడు అనే పేరును పెట్టాల్సి వచ్చిందని తెలిపాడు ఇవి పాఠకులకు భక్తితో పాటు దేశ ప్రేమను పెంచేదిగా ఉంటుందని తెలిపాడు ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం గాయకురాలు పులిపాక ఆశా కిరణ్ ఆదిత్య హనుమంతు అభిషేక్ మెర్సీ తదితరులు పాల్గొన్నారు

# చినుకు పడితే చిత్తడే



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 03(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయానికి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్న మహిళలు నిత్యం ఐకెపి కార్యాలయంలో ఏదో ఒక సమావేశం మహిళా గ్రూపు సభ్యులు అధిక సంఖ్యలో ఆఫీసుకు వచ్చి సమావేశాలు నిర్వహిస్తుంటారు కానీ చిన్న వర్షానికి కార్యాలయానికి పోవడానికి దారి లేక విపరీతంగా బురద కావడంతో అనేక అవస్థలు పడుతూ కాలం వెలదీస్తున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వరద నీరు వెళ్లడం కోసం కల్వర్టు నిర్మించారు అది పూర్తిగా మట్టితో నిండిపోయి వర్షపు నీరు మొత్తం పైనుండి పారి మొత్తం బురదమయం అవుతుందని ఇప్పటివరకు దీని గురించి ఎవరు పట్టించుకోవడంలేదని ఈ బురదలోనే ప్రయాణం చేసి విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉందని పలువురు మహిళా సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తారు ఇప్పటికైనా దీనిపై చర్యలు తీసుకొని ఈ కల్వర్టు లో ఉన్న మట్టిని తొలగించి నీరంతా దాని నుండి పోయేటట్టు కనక చేస్తే దారి సులువు అవుతుందని అంటున్నారు వెంటనే దీనిపై అధికారులు చర్య తీసుకోవాలని కోరుచున్నాము

# విద్యా వనరుల కేంద్రానికి వైద్యం అందించాలి

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 03(అక్షరం న్యూస్)**



మండల విద్యా వనరుల కేంద్రంపై చెత్తాచెదారం చెట్టు పడి భవనానికి ప్రమాదం జరిగే అవకాశం ఉందా అధికారులు పట్టించుకోవడంలేదని పలు రావేదన వ్యక్తం చేస్తున్నారు దాని వెనుకాల ఉన్న చెట్లు దానిపై పడి చాలా రోజులు అవుతున్న కనీసం వాటిని తొలగించే నాధుడే కరువాయాడని విద్యా వనరుల కేంద్రానికి రావాలంటే విపరీతమైనటువంటి బురద చుట్టూ నీళ్లు ఉండటం వల్ల విద్యా వనరుల కేంద్రానికి సరియైనటువంటి దారి లేక అనేక అవస్థలు పడుతున్నామని పలు రావేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే సరి అయినటువంటి దారి నిర్మాణం చేసి దానిపై ఉన్న చెట్లను తొలగించే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

## సెంటినరీ కాలనీలో జాతీయ నేత్ర పక్షోత్సవాలు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్:**

జాతీయ నేత్రదానపక్షోత్సవాల్లో భాగంగా సాయంత్రము సెంటినరీ కాలనీ ప్రగతి హైస్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించ పడినది . కరస్పాండెంట్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి, సలహాదారు నూకా రమేష్ అవగాహన కల్పించి వారిచే నేత్ర అవయవదేహ దానాలు చేపిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకట రమణారెడ్డి గారు లైన్స్ క్లబ్ కమాన్పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ యోగా టీచర్ బాలయ్య పాల్గొని కార్యక్రమం నిర్వహించారు సదాశయ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌరవాధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, సలహాదారు నూకా రమేష్ అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ..

### దాతలను అభినందించిన ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్..



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్)**

వైరా నియోజకవర్గంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో ముప్పుకో గురైన ప్రాంతాల వారికి ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు ముంపున గురైనాయి దాంట్లో భాగంగానే వైరా నియోజకవర్గంలో మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులు నీట మునిగి ముంపునకు గురైనాయి కావున వారిని తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎప్పుడు అందుబాటులో ఉండటం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం ఆదేశాల వరకు వారికి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది తక్షణమే వారికి సహాయ సహకారాలు అందించి వారు నాది కోవడం జరిగింది కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదనూరు సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, కొప్పురావూరి శబరినాథ్, కౌన్సిలర్ డాక్టర్ దరెల్లి కోటయ్య, శీలం చంద్రశేఖర్ రెడ్డి, దర్జీ చెన్నారావు, వెంపటి రంగారావు, షేక్ అఫ్జల్, వైరా అసోసియేషన్ డాక్టర్స్, లైన్స్ క్లబ్ ఆర్గనైజేషన్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో జన్కో 800 మెగావాట్ల పవర్ స్టేషన్ తీసుకురావడంలో ఎమ్మెల్యే కృషి మర్చిపోలేనిది ... మాల మహానాడు హర్షం



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం బి థర్మల్ స్టేషన్ స్థానంలో కొత్తగా 800 మెగావాట్ల థర్మల్ పవర్ స్టేషన్ తీసుకురావడంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కృషి మర్చిపోలేనిధని గోదావరిఖని మాల మహానాడు అభిప్రాయపడింది. మంగళవారం గోదావరిఖని చౌరస్తాలోని మాల మహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మక్కాన్సింగ్ పట్టుదలను అభినందించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పట్టు పట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి శ్రీబట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు ను ఒప్పించారని, ఎంపీ గడ్డం వంశీకృష్ణ సహకారంతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ దృడ సంకల్పంతో పట్టువదలని దీక్షతో 800 మెగావాట్ల మెగా పవర్ ప్లాంట్ సాధించడం గొప్ప పరిణామం అని మాలెం మధుఅన్నారు . రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రామగుండం చరిత్రలో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. మరియు ఇక్కడ ఉన్నటువంటి రోడ్ల విస్తీర్ణ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పవర్ అనుసంధాన సంబంధించినటు వంటి కార్యక్రమాలపై అతడి శ్రద్ధ కనపరచడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవా వెంకటేశం, కార్యదర్శి నంది నాగేష్, జనరల్ సెక్రెటరీ కొండా కుమార్, నూకల మొండయ్య, దేవీ లక్ష్మీ నరసయ్య, నీరటి శంకర్, లింగమూర్తి, లక్ష్మీనారాయణ, దాసరి రమేష్, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర స్వరూపం పుస్తక ఆవిష్కరణ

### –కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా రాజేష్ కు సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చరిత్ర, సంస్కృతి, సంప్రదాయం, సాహిత్యం, వ్యవసాయం, పారిశ్రామిక ప్రగతి వంటి అనేక అంశాలతో కూడిన వ్యాసాలతో రూపొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైభవాన్ని చాటుతూ రూపొందిన ఈ గ్రంథం విలువైనదని, దీనికి కృషి చేసిన కవులందరికి శాలువా, మెమెంటో అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి రాజేష్ ను కలెక్టర్ శాలువా మెమెంటోతో సత్కరించారు. పుస్తక సంపాదకులు, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డా జె చెన్నయ్య మాట్లాడుతూ జిల్లా వైభవాన్ని గ్రంథ రూపంలోకి తీసుకొచ్చేందుకు సహకరించిన ప్రతీ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా, పుస్తక కన్వీనర్, కవి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు వ్యవహరించారు. జిల్లా కవులు, కళాకారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో 22 అమలు చేయాలి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా ప్రకటించాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది కాంట్రాక్ట్ కార్మికులను ఉద్దేశించి అధ్యక్షులు రాసూరి శంకర్ మాట్లాడుతూ ఎలక్షన్స్ కంటే ముందు కాంట్రాక్ట్ కార్మికులకు 22 జీవో అమలు చేస్తామని వాగ్దానం చేసి ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వం గానీ రికగ్నైజ్డ్ యూనియన్ ఇప్పటివరకు ఏమీ మాట్లాడకపోవడం దురదృష్టకరమని అన్నారు సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు 22 జీవోను అమలు చేయుటకు సుముఖంగా ఉన్న వారికోసం యాజమాన్యంతో చర్చించకపోవడం శోచనీయమని అన్నారు ఇప్పటికైనా యాజమాన్యంతో చర్చించి 22 జీవోను మరియు సింగరేణి లాభాలలో వాటా కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల కూడా చెల్లించాలని ఎన్నికల ముందు వారు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గూడెల్లి యాకయ్య, భాష బోయిన రవి కుమార్, ఫిట్ సెక్రటరీ చిన్ని, విజయ్, డి శ్రీను వాటర్ సప్లై లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు

## భారీ వర్షాల కారణంగా మండలంలో ఎలాంటి నష్టం జరగలేదు తాసిల్దార్ బి యాకన్న

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 03(అక్షరం న్యూస్)**




గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని 22 గ్రామాల పరిధిలో ఒక్క ఇల్లు పాక్షికంగా కూలడం జరిగిందని తాసిల్దార్ బియాకన్న అన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ఎలాంటి ప్రాణ నష్టం గానీ ఆస్తి నష్టం గానీ చెరువులు కుంటలు గండ్లు పడి నష్టం జరగలేదని కొమిర గ్రామంలో ఒక ఇల్లు పాక్షికంగా కూలిపోవడం జరిగిందని దాన్ని వెరిఫికేషన్ చేసి పై అధికారులకు పంపించడం జరిగిందని తాసిల్దార్ బి ఆకన్న అన్నారు

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 3 అక్షరం న్యూస్ :**

మండలంలోని పందిళ్ళ గ్రామానికి చెందిన చిలుముల అంకుష్ ఇటీవల మృతి చెందాడు మృతుని కుటుంబ సభ్యులకు మాజీ జడ్పిటిసి వంగలళ తిరుపతిరెడ్డి బియ్యం తోపాటు 2 వేల ఆర్థిక సహాయం పంపించగా బీఆర్ఎస్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధర్ముల రవి రామస్వామి, రామ్మూర్తి లక్ష్మణ్, రమేష్ రవి, మహేష్ కిరణ్, శ్రీకాంత్ రాజేశం ఉన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### –ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 3 అక్షరం న్యూస్:** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. మండల కేంద్రంలో వరద తాకిడికి బిల్ కలెక్టర్ చెప్పాల పవన్ మరియు కునారం గ్రామంలో చెరువులో పడి మృతి చెందిన మత్స్యకారుడు గోస్కుల కుమార్ మృతి చెందగా ఎంపి గడ్డం వంశీకృష్ణతో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల ఎక్స్ గ్రేషియ ప్రకటించడంతో ప్రభుత్వ ద్వారా ఆర్థిక సహాయం కింద రూపాయలు 5 లక్షలు మృతుని తల్లి స్వరూప కి మరియు కుమార్ కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల చెక్కులను పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ తో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అనంతరం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి తమవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వరదల కారణంగా పంట భూములు, ఇండ్లు, ఇతర విపత్తులు జరిగిన సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మా మంత్రులు మా ఎమ్మెల్యేలు స్పందించి స్వయంగా విపత్తులు జరిగిన చోటికి పోయి వారి బాధలు తెలుసుకుంటున్నారని అన్నారు. నేను కూడా పవన్ వరద తాకిటికి మృతి చెందిన రోజే మిర్జంపేట, కొత్త పెల్లి, తదితర గ్రామాలను సందర్శించి గ్రామస్తుల బాధలు తెలుసుకోవడం జరిగింది అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ వరదను రాజకీయం చేస్తుంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల అధికారంలో ఉండగా పంటలు నష్టపోయిన ప్రాణాలు పోయిన ఎవరికీ ఒక్క రూపాయి ఇయ్యలేదు అన్నారు. బిఆర్ఎస్ చౌకబారు ప్రకటనలు మానుకోవాలని ఆయన అన్నారు. వరద తాకిడికి ఖమ్మం జిల్లా అతలాకుతుల మైతే మా మంత్రులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి అక్కడే పడుకొని వారి సమస్యలను తెలుసుకుంటున్నారు అన్నారు. వరదల విపత్తుకు ప్రాణాలు నష్టపోతే గత ప్రభుత్వంలో నాలుగు లక్షలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షలు పెంచింది అన్నారు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయ భూములలో ఇసుక మీటలు వేసిన పొలాలు, పత్తులు నష్టం జరుగుతే సంబంధిత వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే చేయించి ఎకరాకు పదివేల ఆర్థిక సహాయం ఇవ్వనున్నట్లు తెలిపారు. విపత్తులతో ప్రాణాలు పోతే పశువులకు 50,000 గొర్రెలు మేకలకు 5,000 ప్రభుత్వం ఇస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తూ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే ప్రజాదరణ పొందుతున్న ఈ ప్రభుత్వాన్ని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేని తనముతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాను జిల్లాలకు కూడా విస్తరింప చేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



### రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం హర్షం వ్యక్తం చేస్తున్నాం

### సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు తుఫాను మూలంగా రాష్ట్రం తో పాటు పక్క రాష్ట్ర ఆంధ్ర కూడా అతని అవుతుంది అందులో భాగంగానే ఖమ్మం పర్యటనకు విచ్చేసిన రేవంత్ రెడ్డి పరిస్థితి పరిశీలించిన అనంతరం హైడ్రా లాంటి వ్యవస్థ జిల్లాలకు కూడా విస్తరింప చేస్తామంటూ నేడు జరిగిన మీడియా సమావేశంలో ప్రకటించడం హర్షనీయమని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వా నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెరువులు కుంటలు నాలాల పరిరక్షణ లేకపోతే భవిష్యత్తులో అతివృష్టి వచ్చినప్పుడల్లా క్లిష్ట పరిస్థితులు ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జిల్లాల్లో కూడా ప్రత్యేక యంత్రంగాన్ని ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన చెరువులు కుంటలు నాళాలతో పాటు స్మశానాలు కాపాడేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వచ్ఛంద సంస్థలు సేవా సంస్థలు, ప్రకృతి ప్రేమికులు ప్రజల కోసం నిత్యం పోరాటాలు చేసే ప్రజా నాయకులు అందరూ రాజకీయాల కచ్చితంగా హైడ్రా విస్తరణలో అండదండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారులి

## వరద బాధితులను ఆదుకోండి

### ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షరం న్యూస్**



రాష్ట్రంలో వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు,నిరాశ్రయులు ప్రతి కుటుంబానికి 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలని,ఆస్తి నష్టం అంచనా వేసి తగిన సహాయం అందించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరదలో చిక్కుకున్న ప్రజలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని సౌకర్యాలు కల్పించాలని,వాతవరణ శాఖ మరో ఐదు రోజులు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని ప్రకటన చేసినందున ప్రభుత్వం తక్షణమే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. బీఆర్ఎస్,కాంగ్రెస్ లు వరదలను రాజకీయం చేస్తున్నాయని,ఒకరినొకరు నిందించుకునే సమయం కాదని,ఇది ప్రకృతి ప్రకోపం కాదని,పాలకుల తప్పిదమని,రియల్టర్ల ధన దాహం,అదికారుల అలసత్వమని గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం ఫలితమే నేడు పదుల సంఖ్యలో ప్రాణాలు,వందలాది కుటుంబాలు నిరాశ్రయులు,లక్షలాది ఎకరాల పంట నష్టం,వేలాది కోట్ల ఆస్తినష్టానికి కారణమన్నారు. వరదల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు పెట్టి వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, సాయి, జంగం జెస్వంత్, గోపి చరణ్లి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొమురవెల్లి భాస్కర్ ఎన్నిక.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), సెప్టెంబరు 3, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రెండవసారి కొమురవెల్లి భాస్కర్ , గౌరవాధ్యక్షుడిగా కొమురవెల్లి రామ్మూర్తి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్ లో ఎన్నికల అధికారి జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి సమక్షంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా భాస్కర్ తో పాటు సెక్రటరీగా తొడుపునూరి రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా కొమురవెల్లి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలుగా బాదం వాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పల్ల శ్రీనివాస్, ఎల్లంకి రాజన్న , శివనత్రి ప్రసాద్, అల్లంకి హరీష్ , రామిడి హాసిని తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

## బీఆర్ఎస్ నేతలపై దాడిని ఖండించిన కేటీఆర్

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్)**



మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం అని బిఆర్ఎస్ వర్క్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలకు సాయం చేయటం చేతగాక.. సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈ దాడికి తెగబడ్డారని ఆయన ఆరోపించారు. మీరు ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటమే తప్పా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయటం చేతకాదు..సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయటమా? సిగ్గు చేటు అన్నారు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి అన్నారు. ఇలాంటి ఎన్ని దాడులు చేసిన సరే.. ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరన్నారు.

## భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 3 అక్షరం న్యూస్**

సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి ఆర్జి1, ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సింగరేణి ఆర్జి 1,ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలోని పెండింగ్ భూ సేకరణకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రామగిరి మంథని రామగుండం మండలాల్లోని భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారుఆర్%డ%ఆర్ ప్రక్రియ పూర్తి చేసిన బాధితులు ఇండ్ల ఖాళీ చేసేలా చూడాలని , అవసరమైన వారికి డిఫాల్ట్ నోటీసు జారీ చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య ,మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సింగరేణి, , రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపుకు పటిష్ట కార్యాచరణ

....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**లిలిపాఠశాల విద్య పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో నిర్వహించిన లర్నింగ్ ఇంప్లిమెంట్ ప్రోగ్రాం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ -03 అక్షరం న్యూస్**



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం పెంపుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు నిర్వహించిన లర్నింగ్ ఇంప్లిమెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి హై స్కూల్ లెవెల్ ప్రతి విద్యార్థికి తరగతికి సంబంధించిన అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని దానికి ప్రధానోపాధ్యాయులు సహకరించాలని అన్నారువిద్యార్థులు దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే ఉపాధ్యాయ వృత్తికి సార్ధకమని తెలిపారు. అలాగే పాఠశాలలలో జరుగుతున్న కరీకులర్ కో కరికులర్ యాక్టివిటీస్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి స్కిల్ బేసిక్ ఎడ్యుకేషన్ మీద ఏకాగ్రత చూపాలని, పదవ తరగతి విద్యార్థుల కోసం అదనపు తరగతుల నిర్వహించి విద్యార్థులలో సందేహాలను నివృత్తి చేయాలని ఈసారి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపి ఆదేశాలతో తక్షణమే రక్షణ గోడ నిర్మించిన అధికారులు



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 03(అక్షరం న్యూస్ )**

సోమవారం భారీ వర్షాల వల్ల మానేరు పరివాహక ప్రాంతాన్ని మానేరు బ్రిడ్జిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ సందర్శించినప్పుడు గత రెండు సంవత్సరాల క్రితం మానేరు బ్రిడ్జి వంతెనపై నుండి సిమెంటు కాంక్రీట్ మిక్స్ చేసే ఐజాక్సర్ మిషన్ పడి వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసింది అప్పటినుండి ఇప్పటివరకు రక్షణ గోడను నిర్మించకపోవడం అది చూసి తక్షణమే రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశించడంతో మంగళవారం సంబంధిత అధికారులు రక్షణ గోడ నిర్మించారు ఈ సందర్భంగా పలువురు వాహనదారులు పోలీస్ కమిషనర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు గత రెండు సంవత్సరాల నుండి ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని సిపి ఆదేశాలతో తక్షణమే నిర్మాణం చేపట్టడం చాలా సంతోషకరమని ఆనందం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

## పేకాట ఆడుతూ నలుగురు అరెస్ట్



**అక్షరంన్యూస్ :**

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం సమీపంలోని ఓ గెస్ట్ హౌస్ లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న మల్కాజ్గిరి ఎస్ఓటి పోలీసులు. వడుపు రామకృష్ణ, వంగూరి శ్రీనివాస్, లోన చిట్టిబాబు, సయ్యద్ ఇక్బాల్ అనే నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు మల్కాజ్గిరి ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించి వారి వద్ద నుంచి లక్షా పదహారు వేల రూపాయల నగదు, ఆరు ప్లే కార్డ్స్, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని జవహర్ నగర్ పోలీసులకు అప్పగించారు.కేసు నమోదు చేసుకున్న జవహర్ నగర్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉంటాం

**ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రమొగిలి, అశోక్.**

**...పెర్క రమేష్ కుటుంబానికి ప్రెస్ క్లబ్ రూ.16వేల ఆర్థిక సహాయం**

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 03 అక్షరం న్యూస్**

జర్నలిస్టుల కుటుంబాలకు అండగా ఉంటామని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాస్ అశోక్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెద్దపల్లి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పెర్క రమేష్ కుటుంబ సభ్యులకు మంగళవారం రూ. 16 వేలు ఆర్థిక సహాయాన్ని క్లబ్ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ ఆగస్టు 27న పెర్క రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం విచారకరమన్నారు. ఆయన కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో ఆదుకోవాలని నిర్ణయించామన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యుల నుంచి ఆర్థిక విరాళాలు సేకరించి అందించామని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఇచ్చిన పిలుపుమేరకు సభ్యులు స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన రమేష్ కుటుంబ సభ్యులకు దాతలు ఆర్థిక సహాయం అందించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు లైశెట్టి రాజు, కేతిరెడ్డి పవన్ రెడ్డి, దొమ్మటి రాజేష్, ఆరెల్లి మల్లేష్, వీరమల్ల విద్యాసాగర్, నాగులమల్యాల శివా చారి, సాబీర్ పాషా, అడిచెర్ల రమేష్, ఇబ్రహీం, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్బందులు ఎదురైతే షీ టీంను సంప్రదించాలి

**– మీ రక్షణ.. మా బాధ్యత.. ... పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 3 అక్షరం న్యూస్**



రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మహిళలు, బాలికలు, విద్యార్థిని విద్యార్థుల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తునట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ (ఐజీ ) తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో ,స్కూల్స్ ,కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, %ు= ఎశీఎవ%, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.ఆగష్టు నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం కి మొత్తం 09 పిర్యాదులు రావడం జరిగింది.అందులో 07 పిరాదులు పెద్దపల్లి , మంచిర్యాల షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. 02 పిటిషన్ లు పెద్దపల్లి, మంచిర్యాల షీ టీం వారికీ వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది . 01 పిర్యాదుకు సంబందించి బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కి తదుపరి విచారణ నిమిత్తం పంపించి విచారణ అనంతరం 01 ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. 08 పిటిషన్ లో తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 57 షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -28, మంచిర్యాల జోన్ పరిదిలో - 29 అదేవిధంగా 204 హాట్ స్పాట్స్ విజిట్ అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -114, మంచిర్యాల జోన్ పరిదిలో - 90 మరియు ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.

## పిఆర్టియుఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గా పులి శ్రీనివాస్ రెడ్డి

**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 3 అక్షరం న్యూస్**



ఆదివారం పెద్దపల్లి లో జరిగిన పిఆర్టియుఎస్ జిల్లా సర్వసభ్య సమావేశంలో పెద్దపల్లిజిల్లా శాఖ ఉపాధ్యక్షులు గా శ్రీరాంపూర్ మండలం నుండి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మొట్లపల్లి ప్రధానోపాధ్యాయులు పులి శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కి, ఉపాధ్యాయ సమస్యల సాదనకు తన వంతు కృషి చేస్తామని తెలిపారు.తమ నియామకాన్ని ప్రతిపాదించిన శ్రీరాంపూర్ మండల అధ్యక్ష, ప్రదాన కార్యదర్శి లు ముంజాల హరికృష్ణ గౌడ్,కడారి నవీన్ లకు, ఎన్నుకున్న పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు కర్రు సురేష్,గండు క్రిష్ణమూర్తిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుంపుల వాసుకి ఎల్ వో సి చెక్కును అందించిన ఎమ్మెల్యే



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 03 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలం,గుంపుల గ్రామానికి చెందిన మొగిలి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో పరీక్షలు చేయించుకోగా అపిరేషన్ తప్పనిసరి అని వైద్యులు తెలపగా మొగిలి కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిది ద్వారా రూ. 1,25,000/- (ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయల) ఎల్ వో సి చెక్కును మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో మొగిలి కి చెక్కును అందజేసిన శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుంపుల గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## సి అండ్ ఎం డి ని కలసిన సింగరేణి కళాకారుల ఐక్యవేదిక..సెంట్రల్ కమిటీ సభ్యులు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి భవన్,హైదరాబాద్ కార్యాలయములో మంగళవారం సాయంత్రం సింగరేణి సంస్థ . చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను సింగరేణి కళాకారుల ఐక్యవేదిక సభ్యులు కలిసి శాలువాతో సత్కరించారు. సింగరేణి కళాకారుల ఐక్యవేదిక గౌరవ సలహాదారులు కవ్వంపల్లి స్వామి అధ్యక్షతన, సింగరేణి కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు సాధనవేణి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి పులియాల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి కళాకారుల సమస్యలు మరియు సౌకర్యాల కొరకు వినతి పత్రం అందజేశారు..దానికి ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కళాకారుల ఐక్యవేదిక రామగుండం రీజియన్ ఉపాధ్యక్షులు ఎస్డి హమీద్ ఆర్ జీ వన్ ప్రధాన కార్యదర్శి సాన జలపతి , కళాకారుడు నగునూరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు ప్రాంతల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**ఎలాంటి ప్రమాదాలకు గురి చేయకుండా.. సాఫీగా గోదారమ్మ పరుగులు**

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





ఎల్లంపల్లి ప్రాజెక్టును మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సందర్శించారు. ఈసారి గోదావరి నది ప్రవాహం ఎలాంటి ప్రమాదాలకు గురి చేయకుండా సాఫీగా సాగిపో తున్నదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అన్నా రు. మంగళవారం ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా గోదావరి నది కి ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద నీరు సాఫీగా సాగుతుందని అన్నారు. సమయానికి గేట్లు ఎత్తడం వల్ల వరద వల్ల ముంపు తప్పిందని అన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమంతంగా ఉండాలని ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన తనకు సమాచారం అందించాలని రామగుండం ఎమ్మెల్యే ప్రజలకు సూచించారుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తంగా చేయడం జరిగిందని తెలిపారుఎల్లంపల్లి ప్రాజెక్టు సామ్యర్థం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తీరును పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేస్తూ , అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందిలిఅంతర్గాం మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏదైనా నష్టం జరిగి ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరడం జరిగిందిలిగోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చిన తనకు సమాచారం అందించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రజలకు సూచించారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ. నాయకులతో కలిసి సందర్శించారు. ప్రాజెక్ట్ సమీపంలో గోదావరి నదికి ప్రత్యేక పూజలు చేసి చీరె సారెను సమర్పించారు. ఎస్ ఆర్ ఎస్ పి , కడెం ప్రాజెక్టుల నుండి పెద్దఎత్తున వరద ప్రవాహం ఎల్లంపల్లి కి రావడంతో 33 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకృతికి విరుద్ధంగా నిర్మించిన మేడిగడ్డ ద్వారా గతంలో గోదావరి పరివాహక ప్రాంతం ముందుకు గురైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి ఉరిమెట్ల రాయలింగు అంతర్గా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు

## స్వర్గీయ ఆడెపు స్టెల్లింగ్ బాబు జన్మదిన సందర్భంగా తబిత ఆశ్రమానికి 5000 ఆర్థిక సహాయం

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




స్వర్గీయ ఆడెపు స్టెల్లింగ్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం తబిత ఆశ్రమంలో మంగళవారం జన్మదిన వేడుకలు పిల్లల మధ్య నిర్వహించారు. ఆశ్రమంలోని పిల్లలకు స్వీట్లు, కేకులు, పండ్లు పుస్తక సామాగ్రి పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వహణ కోసం 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. స్టెలింగ్ బాబు సోదరి అన్నమ్మ బావ మొగరం గట్టయ్య అల్లుడు యశ్వంత్ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయం ఆశ్రమ నిర్వాహకులు నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా స్టెర్లింగ్ బాబుకు ఘనంగా నివాళులర్పించారు.

## అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు

### ఈనెల 17 నుండి తిరిగి ప్రజాపాలన లో దరఖాస్తుల స్వీకరణ.

### త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు -ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),సెప్టెంబర్ 3,అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలోని ఎం.పీ.డీ.వో. కార్యాలయంలో 49 మంది లబ్ధిదారులకు 50 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈనెల 17 నుండి గ్రామ గ్రామాన తిరిగి రెండవ విడత ప్రజా పాలన నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులను అందివ్వడం జరుగుతుందని తెలిపారు. పేదల పక్షాన పోరాడిన ఫలితంగా తనను ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ప్రజలకు న్యాయం చేకూర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన అందరికీ మంజూరు చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అవినీతి జరిగినా సహించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, కౌన్సిలర్లు, పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలలో ఆటపాటలతో బోధన

### బి డబ్ల్యు ఓ జయంతి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ :03**

అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో చిన్నారులకు పూర్వ విద్యను అందిస్తున్నామని బిడబ్ల్యు ఓ జయంతి అన్నారు. మండలంలోని కోమల ల్లో అంగన్వాడి టీచర్ల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు,అంగన్వాడి కేంద్రాల ప్రాధాన్యతను వివరించేందుకు ఈనెల మూడు నుండి పోషణ మాసాలు నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కలిగించినమన్నారు కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎండి ఫాతిమా బేగం, బొల్లెపల్లి ప్రేమలత, గర్భిణీలు తల్లులు చిన్నారులు పాల్గొన్నారు

## గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం పోలీస్ అనుమతి తప్పకుండా తీసుకోవాలి...

### గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి...

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్..

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్)**




గణేష్ విగ్రహ ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. గణేష్ మండపాల కోసం ముందుగా వారు ఏర్పాటు చేస్తున్న గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ ప్రదేశం మొదలగు సమాచారం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in/index.htm ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. అదేవిధంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ మైకు పర్మిషన్ విద్యుత్ శాఖ నుండి పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. గణేష్ మండలంలో ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరగాలని ఎటువంటి గొడవలు జరగకుండా యువత కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకొని విజ్ఞప్తి చేశారు.

గణేష్ మండపాల నిర్వాహకులకు సూచనలులి

1) గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నిర్వాహకుల పేర్లు మరియు సంప్రదింపు నంబర్లు పొందుపర్చాలి.

2) విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలి.

3) నిర్వాహకులు "విగ్రహాలను రహదారిలో కాని వివాదాస్పద స్థలాల్లో ప్రతిష్టించవద్దని విజ్ఞప్తి.

4) ప్రధాన రహదారులపై మరియు ట్రాఫిక్ రద్దీగా వుండే రహదారులపై విగ్రహాలను ఏర్పాటు చేయరాదు.

5) పోలీసులకు సమర్పించేటప్పుడు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి మరియు దానిని వారి దరఖాస్తులకు జతచేయాలి.

6) విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు.నాణ్యమైన విద్యుత్ తీగలు మరియు పరికరాలు గణేష్ పండల వద్దఉపయోగించాలి.

7) మండపాల వద్ద %ణజీ% లకు అనుమతి ఇవ్వబడదు,రెండు మైక్ తో కూడిన స్పీకర్లు(ధ్వని పరిమాణం తప్పనిసరిగా నాన్ డిస్ట్రబెన్స్ లెవెల్‌లో ఉండాలి) మాత్రమే అనుమతించబడతాయి.అదేవిధంగా ఉదయం 6.00 నుండి రాత్రి 10.00 వరకు సమయాలను అనుసరించి మైక్ సౌండ్ సిస్టమ్ వినియోగించాలి.

8) గణేష్ మండపాల వద్ద అసభ్యకరమైన నృత్యాలు, కార్యక్రమాలు చేపట్టకూడదు.

9) ప్రతి గణేష్ మండపంలో ఇద్దరు సభ్యులు 24 గంటలు ఉండేలా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.

10) ప్రతి గణేష్ మండపం వద్దనోటీసు బోర్డును,పాయింట్ బుక్ ఏర్పాటు చేసి తప్పనిసరిగా నిర్వాహకుల సంప్రదింపు నంబర్లు మరియు వివరాలను పొందుపర్చాలి.

11) అగ్ని ప్రమాదాలను నివారించడానికి ప్రతి మండపం దగ్గర తప్పనిసరిగా ఫైర్ ప్రూఫ్‌గా ఉండేలా చూసుకోండి. తగినంత నీరు ఇసుక అందుబాటులో వుండాలి.

12) సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు. అలాంటి ప్రచారాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

13) సోషల్ మీడియాలో అసభ్యకరమైన మరియు మతపరమైన సందేశాల రూపంలో పుకార్లు వ్యాప్తి చేసే వ్యక్తులపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి...

### జి. సక్రు ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి...



**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్3/అక్షరం న్యూస్...**

రాష్ట్రంలో గత నాలుగు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని,దెబ్బతిన్న పంటలను సర్వే చేసి పంట నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి. సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన అనంతరం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు మాట్లాడుతూ,గార్ల మండలంలో అనేక గ్రామాలు జలదిగ్బంధానికి గురయ్యాయని,ముఖ్యంగా గార్ల నుండి రాంపురం చెక్ డ్యామ్ మూలంగా రాంపురం మద్దిమంచ పంచాయతీలోని అనేక గ్రామాలకు రాకపోకలు లేక ఇబ్బందులు పడుతున్నారని,రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని,ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారని,ఈ చెక్ డ్యాం నిర్మాణం తక్షణమే చేపట్టాలని కోరారు.ఈ వర్ష బీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైందని,ముఖ్యంగా గార్ల మండలంలో పత్తి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని,అనేక గ్రామాల్లో కరెంటు స్తంభాలు కూలాయని,గ్రామాల్లో కరెంటు లేక చీకటిలో ఉంటున్నారని అన్నారు.గార్ల నుండి సత్యనారాయణపురం పోవు ఆర్ అండ్ బి రోడ్డుపై కరెంటు స్తంభాలు కూలిపోయి తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని,ఈ వర్షం కారణంగా వేలాది ఎకరాల్లో పొలాల్లో ఇసుకమేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండా పోయాయి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మట్టపల్లి వీరభద్రం, ఎస్ మనోహర్,మండల నాయకులు ఎం మాన్య,సక్రు,సిహెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టితో చేసిన గణేష్ విగ్రహాలని పూజకు వినియోగించాలి

### పర్యావరణ కాలుష్య నియంత్రణకు సహకరించాలి -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్), సెప్టెంబర్,03:**




వినాయక చవితి పండుగ పురస్కరించుకొని ప్రజలు మట్టి వినాయక ప్రతిమ లనే వినియోగించాలని కాలుష్య నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలని వినియోగించాలని రూపొందించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాలతో ఉన్న ప్రతిమలని వినియోగించరాదన్నారు. జల వనరులు, జీవరాశులు కాలుష్యానికి గురవుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కృత్రిమ రంగులు,రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను, జల వనరులుకలుషితం కాకుండా చూడాలని, జలజీవరాశులను కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 8అంగుళాల మట్టి గణపతి ప్రతిమలను కాలుష్యం మండలి అందించనున్నదని జిల్లాకు రెండు వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కాలుష్యనియంత్రణ మండలి జిల్లా అధికారిని ఆర్. సునీత,సిబ్బంది పాల్గొన్నారు .

## పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి...

### బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి... కందునూరి శ్రీనివాస్ సిపిఎం మండల కార్యదర్శి...

**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్3/అక్షరం న్యూస్...**




గార్ల మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాకాల చెక్ డ్యాం పొంగిపొర్లుతున్న తరుణంలో రాంపురం, మద్దివంచ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చెక్ డ్యాం వరదలో సిపిఎం అధ్వర్యంలో అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాలను పర్యటించేందుకు మానుకోట జిల్లా కు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపాదికన చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కు నిధులు మంజూరు చేసేలా స్దానిక మంత్రులు, ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీ లు, మండల అధికారులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో జాతీయ పోషకాహార వారోత్సవ కార్యక్రమం

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),సెప్టెంబరు 3,అక్షరం న్యూస్.**




జాతీయ పోషకాహార వారోత్సవాలా సంధర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ భారత ప్రభుత్వం 1982వ సంవత్సరంలో పోషకాహార బోర్డు నెలగొల్పి ప్రభుత్వ మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతి సంవత్సరం జాతీయ పోషకాహార వారోత్సవాన్ని సెప్టెంబరు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని తెలిపారు. ప్రజలు ఆహారంలో ముఖ్యమైన పోషకాలు విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, క్రొవ్వులు, నీరు, కార్బోహైడ్రేట్లు వంటి వాటిని తీసుకోవాలని తద్వారా ఆరోగ్యకరమైన బరువు, రోగ నిరోధక శక్తి పెరగడం, ఎక్కువ కాలం యవ్వనంగా ఉండడం, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం రాకుండా ఎదుర్కోవడంతో పాటు మనిషి జీవిత కాలాన్ని పెంచుతుందని వివరించారు. దేశంలోని ప్రతి పౌరుడు సరైన పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించడం జాతీయ పోషకాహార వారోత్సవాల యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు.అనంతరం విద్యార్థులకు పండ్లు బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, నాగమల్ల ప్రశాంత్ కుమార్, చకిలం వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉమారాణి, లక్ష్మణ్, తిరుపతిరావు, సుమలత, వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇంకా వరదనీటిలోనే విజయవాడ.. ముమ్మరంగా సహాయక చర్యలు



విజయవాడ అక్షరంన్యూస్)

తెలుగు రాష్ట్రాల్లో వరద ప్రభావం తగ్గుముఖం పట్టింది. మూడురోజులుగా తీవ్ర ఇబ్బందులు పడిన బాధితులకు సహాయక చర్యలతో ఇప్పుడిప్పుడే ఉపశమనం కలుగుతోంది.విజయవాడలో వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలను సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ బాధితులకు సహాయం అందిస్తున్నారు. వాహనాలు వెళ్లలేని చోటికి సాంకేతికత సాయంతో ఆహారం పంపిణీ చేస్తున్నారు. దీనికోసం డ్రోన్లు, హెలికాప్టర్ల సాయం తీసుకుంటున్నారు. మరోవైపు వరద బాధితుల సహాయార్థం పలువురు సినీ పరిశ్రమకు చెందిన వారితో పాటు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు విరాళాలు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు.

బాధితులకు అందరూ అండగా నిలవాలి: సీఎం చంద్రబాబు..వరద బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలూ చేపట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కొన్ని చోట్ల ఆహారం అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం మాట్లాడారు. ఈ కష్ట సమయంలో బాధితులకు అందరూ అండగా నిలవాలని కోరారు. ఏవిధంగా సహకారం అందించగలిగితే అలా చేయూత అందించాలన్నారు. ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తామని చెప్పారు.ఎన్టీఆర్ రూ.కోటి, సిద్ధూ జొన్నలగడ్డ రూ.30లక్షలు..ఏపీ, తెలంగాణ వరద బాధితులను ఆదుకునేందుకు తెలుగు సినీ నటులు, నిర్మాణ సంస్థలు విరాళాలు ప్రకటించాయి. ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి రూ.50లక్షల చొప్పున మొత్తం రూ.కోటి విరాళం ఇస్తున్నట్లు ఎన్టీఆర్ తెలిపారు. సిద్ధూ జొన్నలగడ్డ రూ.30లక్షలు (ఏపీ, తెలంగాణకు రూ.15 లక్షలు చొప్పున), విష్వక్‌సేన్ రూ.10లక్షల విరాళం ప్రకటించారు. ప్రకాశం బ్యారేజీ పటిష్ఠం: కన్నయ్యనాయుడు..ప్రకాశం బ్యారేజీ గేట్లను ఇంజినీరింగ్ నిపుణుడు, జలవనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు పరిశీలించారు. అధికారులతో కలిసి ఆయన అక్కడికి చేరుకున్నారు. బ్యారేజీ గేట్ల నిర్వహణ కోసం నిర్మించిన అయిస్ట్ బ్రిడ్జి ఎక్కి పరిశీలించారు. రెండు గేట్లు స్వల్పంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. బ్యారేజీ పటిష్ఠంగా ఉన్నట్లు నిర్ధరించారు. గేట్లు ఎత్తడం, మూయడం కోసం ఏర్పాటు చేసిన మెకానిజం, మోటార్ యంత్రాల పనితీరును తెలుసుకున్నారు. 500కు పైగా రైళ్ల రద్దు..తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా మరికొన్ని రైళ్లు రద్దయ్యాయి. తాజాగా 28 రైళ్లను రద్దు చేయగా, కొన్నింటిని దారి మళ్లించినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. వర్షాల కారణంగా సోమవారం వరకు 496 రైళ్లు రద్దు కాగా.. 152 సర్వీసులను దారి మళ్లించారు. తాజాగా 28 రైళ్లు రద్దు చేశారు. దీంతో మొత్తం 500కు పైగా రైళ్లు రద్దయినట్లయింది. వీటిలో సికింద్రాబాద్-విశాఖ వందేభారత్, విశాఖ- సికింద్రాబాద్ వందేభారత్, నాందేడ్ - సంబల్‌పూర్ నాగావళి ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్ - హౌరా మెయిల్, చెన్నై సెంట్రల్ - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, విశాఖ- నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. సింగ్‌నగర్‌లో విద్యుత్ పునరుద్ధరణకు మరో రెండు రోజులు! విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్, పరిసర కాలనీల్లో వీలున్న చోట్ల ఆస్కా లైట్లు (మొబైల్ టవర్ లైట్లు) ఏర్పాటు చేయాలని ఇంధన శాఖ నిర్ణయించింది. దీంతోపాటు జనరేటర్ల ద్వారా వీధిదీపాలకు విద్యుత్ సరఫరా చేస్తోంది. ముందుజాగ్రత్త చర్యగా వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజుల క్రితమే అధికారులు కరెంట్ నిలిపేశారు. పునరుద్ధరణకు మరో రెండు రోజులు పట్టే అవకాశముంది. కరెంటు ఇస్తే, ప్రమాదాలకు ఆస్కారముందని, ఎర్తింగ్ లోపాలు ఉన్నట్లయితే ఇళ్లలోకి చేరిన వరద కారణంగా ప్రజలు షాక్‌కు గురయ్యే ప్రమాదముందని అధికారులు చెబుతున్నారు.బ్యారేజీకి తగ్గుముఖం పట్టిన వరద.. ప్రకాశం బ్యారేజీలో వరద ప్రవాహం గంటగంటకూ తగ్గుతోంది. 11.43 లక్షల నుంచి 8.19 లక్షల క్యూసెక్కులకు తగ్గింది. బ్యారేజీ నుంచి కాల్వలకు 500 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. మరోవైపు గేట్లకు అడ్డుగా ఉన్న బోట్లను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. దీనికోసం కాకినాడ నుంచి నిపుణుల రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.దాతల కోసం పాయింట్ ఏర్పాటు..విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్దేశిత పాయింట్ ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా ఆహారం ఇవ్వాలనుకునే దాతల కోసం ప్రభుత్వం ఈ ఏర్పాటు చేసింది. దీనికోసం ఐఏఎస్ అధికారి మన్‌జీర్‌ను సంప్రదించాలని సూచించింది.

## సహాయక చర్యల్లో విఫలం..

### అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి: హరీశ్‌రావు



ఖమ్మం: అక్షరంన్యూస్)

భారీ వర్షాలు, వరదల కారణంగా 30మంది చనిపోతే.. కేవలం 15 మందే చనిపోయారని చెబుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. చనిపోయిన వారి సంఖ్యను కూడా ప్రభుత్వం తక్కువగా చూపుతోందన్నారు.వరద ప్రాంతాలను పరిశీలించిన అనంతరం భారాస నేతలతో కలిసి ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సాగర్ ఎడమకాలువకు గండి పడిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఆరోపించారు."వరద బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. నిత్యావసరాలు సహా దస్త్రాలు, పుస్తకాలు కూడా కొట్టుకుపోయాయి. ఇళ్లపై నిలబడిన వరద బాధితులకు ఆహారం కూడా అందించలేదు. వరద సహాయక చర్యల్లో ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోంది. రాష్ట్రానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కేంద్రం ఎందుకు పంపలేదు. రాష్ట్రాన్ని ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం కూడా విఫలమైంది. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలి. అందరం కలిసి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఖమ్మం, మహబూబాబాద్ ప్రజలు బలైపోయారు. వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25లక్షలు ఇవ్వాలి. నష్టపోయిన వారికి తక్షణమే రూ.2లక్షల పరిహారం ఇవ్వాలి. వర్షం తగ్గి రెండ్రోజులు అయినా.. విద్యుత్ సరఫరా పునరుద్ధరించలేదు. మంచినీరు, ఆహారం కూడా సరఫరా చేయలేదు. వరద బాధితులకు 5 కిలోల బియ్యం ఇస్తే ఎలా వండుకుంటారు?"అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఆక్రమణల వల్లే వరదలు



**గొలుసుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయ్**
**సాగర్ కాలువలో మాజీ మంత్రి పువ్వాడ కాలేజీ**
**హరీశ్ రావు.. మీరు వచ్చి కూల్చివేయించండి**
**మిషన్ కాకతీయ ద్వారా చెరువు పటిష్టం చేస్తే ఎందుకు తెగుతున్నయ్**
**విపత్తులు వచ్చినపుడు గత సీఎం హామీలిచ్చి అమలు చేయలే**




ఖమ్మం: అక్షరంన్యూస్)

ఆక్రమణల వల్లే ఖమ్మం నగరానికి వరదలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ( సెప్టెంబర్ 3) ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. గతంలో గొలుసుకట్టు చెరువులు ఉండేవని, అవన్నీ మాయమయ్యాయని అన్నారు. సర్వేఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా ఆక్రమణలను గుర్తిస్తామని, వాటిపై తప్పక చర్యలు తీసుకుంటామని సీఎం చెప్పారు.సాగర్ ఎడమ కాలువలలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు పువ్వాడ అజయ్ కుమార్ కుచెందిన మమత మెడికల్ కాలేజీ గోడ ఉందన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు వచ్చి నిలబడి దానిని తొలగింపజేసి నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచే అంశాన్ని పరిశలిస్తామని, ఇంజినీర్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం వెల్లడించారు.మిషన్ కాకతీయ ద్వారా చెరువులు పటిష్టం చేస్తే ఇప్పుడెందుకు తెగిపోతున్నాయని సీఎం ప్రశ్నించారు. దానిని కమీషన్ కాకతీయ అని దివంగత మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అనే వారని గుర్తు చేశారు. వరదల సమయంలో ప్రజలతో మంత్రులు మమేక మవుతున్నారు. వారి కష్టాలు వింటున్నారని, తక్షణ సహాయానికి చర్యలు తీసుకుం టున్నారని చెప్పారు.రాష్ట్రానికి ప్రత్యేకంగా విపత్తు నిర్వహణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని సీఎం పునరుద్ఘాటించారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం కింద రూ. 10 వేల చొప్పున అందించామని సీఎం తెలిపారు. 75 ఏండ్లలో ఎన్నడూ లేని విధంగా 42 సెంటీమీటర్ల వర్షం కురిసిందని సీఎం చెప్పారు. అంత విపత్తు జరిగినా ప్రభుత్వ ముందుచూపుతోనే ప్రాణనష్టం తక్కువగా ఉందని అన్నారు.జాతీయ విపత్తుగా భావించి ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని చెప్పారు. రాష్ట్రంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని సీఎం భరోసా ఇచ్చారు.

**30వేల ఎకరాల్లో పంటనష్టం.. రైతులను ఆదుకుంటాం: సీఎం రేవంత్‌రెడ్డి**

మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. జిల్లాలో పర్యటించిన ఆయన.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో కలిసి వరదలపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో నలుగురు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. దాదాపు 30వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని వెల్లడించారు. సహాయచర్యల్లో నిరంతరం పనిచేసిన రెవెన్యూ, పోలీసు సిబ్బందిని అభినందించారు."అధికారుల చర్యలతో ప్రాణనష్టం తగ్గించగలిగాం. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించాం. పంట నష్టం అంచనా వేసి పరిహారం అందజేస్తాం. నష్టపోయిన మూడు తండాలవాసులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. నష్టంపై కేంద్రానికి నివేదించడానికి నివేదిక తయారు చేయాలి. కేంద్రం దీన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి. ఆస్తి, ప్రాణ నష్ట పరిశీలనకు ప్రధాని మోదీని ఆహ్వానించాం. తక్షణమే రాష్ట్రానికి రూ.2వేల కోట్లు కేటాయించాలి. వర్షం తగ్గినందున బురద తొలగించే పనులు అధికారులు ప్రారంభించాలి. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తే ఇళ్లలోని బురద తొలగించవచ్చు. విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది.. మరింత జాగ్రత్తగా ఉండాలి.

ఎంత ఒత్తిడి ఉన్నా హైడ్రా ఏర్పాటు చేసి ఆక్రమణలను కూల్చేస్తున్నాం. ప్రకృతి ప్రకోపిస్తే ఏం జరుగుతుందో మనం ఇతర రాష్ట్రాల్లో చూస్తున్నాం. చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. ఆక్రమణలకు సహకరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయి. పేదల ప్రాణాలు పోయాక ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ కూర్చోదు. పువ్వాడ ఆక్రమణలు తొలగించాలని హరీశ్‌రావు డిమాండ్ చేయగలరా? ఆక్రమణల తొలగింపునకు హరీశ్‌రావు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తారా? చెరువులను ఆక్రమించిన వారు ఎంతటివారైనా తొలగించాల్సిందే. ఆక్రమణల తొలగింపునకు విధివిధానాలు రూపొందించాలి"అని సీఎం రేవంత్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## కాంగ్రెస్ వచ్చిన తర్వాత కరకట్టలు కట్టేందుకు ప్రయారిటీ

**అన్నారం బ్యారేజీ వద్ద పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే**
**చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి -చెన్నూరు టౌన్‌లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్**



**కోల్ బెల్ట్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం బ్యాక్ వాటర్‌వల్ల పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికి కార్యచరణ చేసిందని, పంటలు మునగకుండా కరకట్టల కట్టేందుకు ప్రయారిటీ ఇస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంచిర్యాల జిల్లా సుందర శాల వద్ద గల నిర్మించిన అన్నారం బ్యారేజీను సందర్శించి మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిటీ మరింత అధ్యయనం చేసి కరకట్టల నిర్మాణంపై పూర్తి నివేదిక తయారు చేసే పనిలో ఉందన్నారుభారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకుంటుందన్నారు. బ్యాక్? వాటర్ తో నష్టపోయిన రైతులకు ప్రభుత్వ నష్టపరిహారం అందేలా కృషి చేస్త. గత బీఆర్ఎస్ పాలకులు బ్యాక్ వాటర్‌తో ముంపుకు గురైతే ఒక్క పైసా నష్టపరిహారం ఇవ్వలేదు. కాళేశ్వరం పంపులను ఆన్? చేయకపోతే 50వేల మందితో ధర్నా చేస్తామని కేటీఆర్ అవగాహన లేకుండా మూర?ంగా మాట్లాడిండు. ఇప్పుడు వచ్చి పరిస్థితి చూస్తే అన్నారం, ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్లు ఎటు వెళ్తున్నాయో కనబడుతుంది. దివంగత నేత కాకా వెంటకటస్వామి తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తే రూ. 33 వేల కోట్లతో ప్రాజెక్టు పూర్తవుతోందని చెప్పారు.కానీ కేసీఆర్? కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం కట్టిండు.

## భారీ వర్షాలపై మంత్రి సీతక్క సమీక్ష..

### పశువులకు కూడా పరిహారం ఇస్తాం..






హైదరాబాద్ అక్షరంన్యూస్)

భారీ వర్షాల నేపథ్యంలో భాగంగా మహబూబాబాద్ ఆర్ఎన్‌బీ గెస్ట్ హౌస్‌లో వివిధ శాఖల అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...వర్షాల ప్రభావం వల్ల రైతులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసీఆర్? పాలనలో వరదలు వచ్చినప్పుడు .. పశువుల పరిహారం ఇవ్వలేదు.. మొదటి సారి పశువులకు సైతం పరిహారం ఇస్తున్నామన్నారు. గ్రామాల వారీగా మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేసి.. బాధితులు అందరికీ నష్ట పరిహారం అందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు.ముందు మహబూబాద్? లో రెడ్? అలర్ట్? జోన్? లేదని.. ఆ తర్వాత ఊహించని విధంగా కుండపోతగా వర్షాలు పడ్డాయన్నారు. ప్రాణ నష్టాన్ని అరికట్టడంలో ప్రభుత్వం యంత్రాంగం తీవ్రంగా శ్రమించిందన్నారు.వరద తాకిడికి రావిరాల గ్రామం నీట మునిగి.. ఆ గ్రామ ప్రజలు సర్వం కోల్పోయారని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. వరదకు నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. వాగులు. వంకలు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరద ముంపునకు నానిపోయిన ఇళ్లను ప్రభుత్వ అధికారులు గుర్తించి ఖాళీ చేయించాలని ఆదేశాలిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించిన తీరు.. ప్రత్యక్షంగా బాధితుల బాధలు విని.. దైర్యాన్ని కల్పించటం విశేషమని మంత్రి అన్నారు. వెంటనే ప్రాథమిక సాయం కింద సీఎం రూ . 5 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారన్నారు. గ్రామాల్లో తాగు నీరు అందించి.. అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు,

# మన ఎలక్ట్రానిక్స్‌లో చైనా, హాంకాంగ్ నుంచే 56%



దిల్లీ: గత ఆర్థిక సంవత్సరంలో మన ఎలక్ట్రానిక్స్, టెలికాం, ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగుమతులు 89.8 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.7.45 లక్షల కోట్లు)గా నమోదయ్యాయి. ఇందులో సగానికి పైగా (56%) చైనా, హాంకాంగ్ దేశాల నుంచే దిగుమతి అయ్యాయని ఆర్థిక మేథో సంస్థ జీటీఆర్ఐ తన నివేదికలో పేర్కొంది. చైనా నుంచే 43.9% ఎలక్ట్రానిక్స్, టెలికాం, విద్యుత్తు ఉత్పత్తులు వచ్చాయని వివరించింది. ఈ ఉత్పత్తుల కోసం ఈ రెండు దేశాలపై ఎన్నో ఏళ్లుగా భారత్ ఆధారపడి ఉందని తెలిపింది. ఈ దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటేనే ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు, భారత డిజిటల్, సాంకేతిక సార్వభౌమత్వాన్ని రక్షించుకోగలమని ఆ నివేదిక అభిప్రాయపడింది. ఈ వస్తువుల కోసం చైనాపై ఆధారపడటం కొనసాగితే, అది దేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి, ఆర్థిక భద్రతకు సవాళ్లను విసరగలదని హెచ్చరించింది. దేశీయ ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకోవడంతో పాటు, వివిధ వస్తువుల కోసం వ్యూహాత్మకంగా ఇతర దేశాల వైపు మళ్లాలని సూచించింది. ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ల దిగుమతి 2007-10 మధ్య 166.1 మి. డాలర్లు (సుమారు రూ.1380 కోట్లు)గా ఉండగా.. 2020-2022 కల్లా 4.2 బి. డాలర్ల (సుమారు రూ.35,000 కోట్ల)కు పెరిగింది. కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లలో వీటి వాడకం ఎక్కువ. ఫోన్లు, ఇతర వైర్‌లెస్ పరికరాల వంటి కమ్యూనికేషన్ డివైజెస్‌ల దిగుమతులు 3.691 బిలియన్ డాలర్ల (సుమారు రూ.30,700 కోట్ల)కు పెరిగాయి. ఈ మార్కెట్‌లో సగం వాటా చైనాదే. డయోడ్లు, ట్రాన్సిస్టర్లు, ఇదే తరహా సెమీకండక్టర్ డివైజెస్‌ల దిగుమతులు కూడా 113.3 మి. డాలర్ల (సుమారు రూ.940 కోట్ల) నుంచి 2334.8 మి. డాలర్ల (సుమారు రూ.19,400 కోట్ల)కు దూసుకెళ్లాయి. ఇందులో చైనా వాటా 67.5%. బ్యాటరీలు, ఇతరత్రా ఎలక్ట్రిక్ అక్యుములేటర్ల దిగుమతులు 254.2 మి. డాలర్ల (సుమారు రూ.2110 కోట్ల) నుంచి 1.4 బి. డాలర్ల (సుమారు రూ.11,600 కోట్ల)కు చేరగా.. ఇందులోనూ చైనాదే అధిక వాటా. ఈ నేపథ్యంలో చైనాపై ఆధారపడడం తగ్గించుకోవాలని.. ఇది అత్యంత ప్రాధాన్యత, వ్యూహాత్మక అంశంగా గుర్తించాలని ఆ నివేదిక వివరించింది. దేశీయంగా సెమీకండక్టర్ తయారీని అభివృద్ధి చేసుకోవాలని తెలిపింది. డయోడ్లు, ట్రాన్సిస్టర్లు, ఎలక్ట్రిక్ అక్యుములేటర్ల స్థానిక తయారీ వేగవంతం చేయాలని.. ఇందు కోసం అంతర్జాతీయ టెక్ కంపెనీలతో సాంకేతిక బదిలీ/సంయుక్త సంస్థల స్థాపన దిశగా ఆలోచించాలని సూచించింది.

# లాభాల్లో సూచీలు.. 75,000 ఎగువకు సెన్సెక్స్.. 22,750 పైన నిఫ్టీ




ముంబయి: దేశీయ స్టాక్ సూచీలు శుక్రవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 9:27 గంటల సమయంలో సెన్సెక్స్ 453 పాయింట్ల లాభంతో 75,064 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 135 పాయింట్లు పుంజుకొని 22,783 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.40 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా స్టీల్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, విప్రో, ఎం అండ్ ఎం షేర్లు లాభాల్లో ఉన్నాయి. భారతీ ఎయిర్‌టెల్, ఎల్ అండ్ టీ, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే నష్టాల్లో ట్రేడవుతున్నాయి. అమెరికా మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా ప్రధాన సూచీలు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 83.92 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు' గురువారం నికరంగా రూ.964.47 కోట్ల విలువ చేసే వాటాలను విక్రయించారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు' రూ.1,352.44 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.

# 50 గంటల బ్యాటరీ లైఫ్‌తో నాయిస్ పాప్ బడ్స్.. ధర, ఫీచర్లివే..!

నాయిస్ పాప్ బడ్స్ పేరిట ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీ సంస్థ నాయిస్ భారత్‌లో మరో కొత్త ప్రొడక్ట్‌ను విడుదల చేసింది. ఈ ట్రూవైర్‌లెస్ ఇయర్ ఫోన్స్‌లో క్వాడ్ మైక్ సిస్టమ్, ఫాస్ట్ ఛార్జింగ్‌తో పాటు యూజర్లకు సరికొత్త అనుభూతిని పంచే అనేక ఫీచర్లు ఉన్నట్లు కంపెనీ తెలిపింది. పరిసర ప్రాంతాల్లోని అనవసరపు శబ్దాలను అరికట్టే అత్యాధునిక 'నాయిస్ క్యాన్సిలేషన్ టెక్నాలజీ'తో కాల్స్ క్లారిటీ పెంచేలా క్వాడ్ మైక్ సిస్టమ్‌ను ఈ పాప్ బడ్స్‌లో పొందుపర్చారు. దీంట్లో 10 ఎంఎం డ్రైవర్స్‌ను ఉపయోగించారు. బ్లూటూత్ 5.3 కనెక్టివిటీ ఉంది. డివైజ్‌లతో వేగంగా అనుసంధానమయ్యేలా 'హైపర్ సింక్ టెక్నాలజీ'ని ఉపయోగించారు. గూగుల్ అసిస్టెంట్, సిరి వంటి వాటిని కూడా సపోర్ట్ చేస్తుంది. 90 నిమిషాల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. కేస్‌తో కలిపి పూర్తి ప్లేబ్యాక్ టైమ్ 50 గంటలు. 10 నిమిషాలు ఛార్జ్ చేస్తే 150 నిమిషాలకు సరిపడా బ్యాటరీ లైఫ్ వస్తుంది. నాయిస్ పాప్ బడ్స్ ధర రూ.999. ఫ్లిప్‌కార్ట్, నాయిస్ ఇండియా వెబ్‌సైట్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. ఫారెస్ట్ పాప్, లైలాక్ పాప్, మూన్ పాప్, స్టీల్ పాప్.. నాలుగు రంగుల్లో లభిస్తోంది.




# మెదడులోనూ మైక్రోప్లాస్టిక్కే!

'ఇందుగలడందులేడని సందేహము వలదు...' అన్న మాట మైక్రోప్లాస్టిక్కుకి బాగా వర్తిస్తుందిప్పుడు. నిన్నమొన్నటిదాకా మహాసముద్రాల్లోనే ఇవి ఉండేవని భావించేవారు. ఇప్పుడు మనం రోజూ కొని తాగే సీసా నీళ్ళలోనూ కనిపిస్తున్నాయట. ఓ అంచనా ప్రకారం- మనం వారంలో సగటున ఐదు గ్రాముల మైక్రోప్లాస్టిక్ అణువుల్ని తింటున్నామట. అంటే, మనకు తెలియకుండానే ఓ ఏటీఎం కార్డంత ప్లాస్టిక్‌ని మింగేస్తున్నామన్నమాట! 'మరి అలా లోపలికి వెళుతున్న ప్లాస్టిక్ కేవలం జీర్ణాశయంలోనే ఉండిపోతోందా? ఇతర అవయవాలకూ పాకుతోందా?' అన్న ప్రశ్నతో తాజాగా పరిశోధనకి నడుం బిగించారు అమెరికాలోని న్యూమెక్సికో విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు. ఇందులో భాగంగా- ఎలుకలకి రోజూ మైక్రోప్లాస్టిక్స్ ఉన్న నీటిని తాగించారు. నాలుగువారాల తర్వాత వాటిని పరిశీలిస్తే- జీర్ణాశయంలోకి వెళ్ళిన మైక్రోప్లాస్టిక్స్ అణువులు ఆ తర్వాత కాలేయం, కిడ్నీలతోపాటూ మెదడులోకీ వెళ్ళడం గమనించారు. ఇలా వెళ్లడం వల్ల చాలా నష్టాలే ఉంటాయని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. శరీరంలో చేరే ఈ మైక్రోప్లాస్టిక్ అణువులు రోగనిరోధక శక్తిలో అతికీలకమైన 'మైక్రోఫేగస్' వ్యవస్థ పైన ప్రభావం చూపుతాయట. దాంతో- శరీరంలో దీర్ఘకాలిక వాపులూ నొప్పులూ మునుపటికంటే పెరుగుతున్నాయంటున్నారు శాస్త్రవేత్తలు!



# కొరియన్ క్రేజు... తగ్గేదేలే!

కె-పాప్, కె-డ్రామా, కె-ఫుడ్, కె-ఫ్యాషన్ అంటే అందరికీ అర్థంకాకపోవచ్చు... కానీ టీనేజర్లను అడిగి చూడండి... 'మీకు ఇది కూడా తెలియదా' అంటూ వింతగా చూస్తారు. 'కె' అంటే కొరియన్ అనీ, అదీ దక్షిణ కొరియా అనీ, ఇప్పుడదే తమ స్టైలూ, ట్రెండూ అంటూ చెప్పకనే చెబుతారు. అంతగా ఇప్పుడు వాళ్లను ముంచేస్తోంది ఈ కొరియన్ వేవ్. ప్రపంచదేశాల్ని మాయ చేస్తున్న ఈ కె-క్రేజ్ మనదేశంలోనూ కొత్త మార్క్ వేస్తోంది... ఆ ముద్ర ఎంతలా ఉందంటే...ఒక అమ్మాయి చిన్నప్పటి నుంచీ తను అందంగా లేనని బాధపడుతుంటుంది. చూడ్డానికి వికారంగా ఉన్నావంటూ తోటి పిల్లలూ ఆట పట్టిస్తుంటారు. హైస్కూల్‌లోనూ ఎవరూ తనతో స్నేహం చేయడానికి ఇష్టపడరు. అది భరించలేక ఏడుస్తూ ఓరోజు చనిపోవాలని నిర్ణయించుకుంటుంది. అప్పుడే అనుకోకుండా వచ్చిన ఒక చిన్న ఆలోచన ఆ అమ్మాయి జీవితాన్నే మార్చేస్తుంది. అందంగా కనిపించడానికి మేకప్ వేసుకోవడం మొదలుపెడుతుంది. అది ఎంత బాగా చేసుకుంటుందంటే... ఆ మేకప్ వల్ల ఆ అమ్మాయి రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. ఎవరూ దాన్ని మేకప్ అనుకోనంత సహజంగా కనిపిస్తుందా అమ్మాయి. అలా ఆమె బాగా ఫేమస్ అయ్యి సెలెబ్రిటీలకు మేకప్ వేస్తూ కాస్మటాలజిస్ట్‌గా రాణిస్తుంది. పూర్తిగా ఒక అమ్మాయి అందం చుట్టూ ఉండే ఈ కథ... 'ట్రూ బ్యూటీ' అనే ఓ కొరియన్ డ్రామా. ఇది ఈతరం పిల్లల్ని ఎంతగా ఆకర్షించిందంటే... కొరియన్ సిరీస్ మీద మనసు పారేసుకునేంత. మేకప్‌లోనూ ఆ దేశానికి సంబంధించిన వస్తువుల్నే భాగం చేసుకునేంత. ఇదొక్కటే కాదు, ఇలా ఒక్క మేకప్ విషయంలోనే కాదు... అక్కడి సంస్కృతీ, ఆహారమూ, అలవాట్లూ, ఫ్యాషన్లు చూపిస్తూ ప్రేక్షకుల మనసు దోచేస్తున్నాయీ కె-డ్రామాలన్నీ. అందుకే మరి, ఇతర దేశాలతోపాటూ మన దగ్గరా వాటికి ప్రత్యేక స్థానం వచ్చింది. పెద్ద పెద్ద షాపింగ్ మాళ్లలో అక్కడక్కడా విదేశీ దుస్తులు కనిపించడం వేరు. కేవలం వాటికోసమే ప్రత్యేక దుకాణాలు ఉండటం వేరు. కొరియన్ నటీనటుల్ని ఇష్టపడటంతోపాటు వాళ్లు వేసుకున్న దుస్తుల్నీ కోరుకుంటున్న టీనేజర్ల కోసం దిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల్లో చాలాచోట్ల కొరియన్ క్లాతింగ్ దుకాణాలు వచ్చాయి. ఇంకా అమెజాన్, మింత్రా లాంటి ఆన్‌లైన్ సైట్లలోనూ కొరియన్ ఫ్యాషన్ పేరుతో విడిగా డ్రెస్సులు దొరుకుతున్నాయి. వీటిల్లో పై నుంచి కింద వరకూ ఉండే కొరియన్ సంప్రదాయ దుస్తులు 'హన్‌బాక్'తో సహా మినీ-లాంగ్ స్కర్ట్స్, టాప్స్, ప్యాంట్స్, షర్ట్స్... ఇలా కొరియన్ స్టైల్ నెక్స్, ప్రింట్లతో బోలెడన్ని డ్రెస్సులు ఉన్నాయి. రెడీమేడ్‌గా ఉన్నవే కాదు, కొన్ని కొరియన్ ఫ్యాషన్ దుకాణాల్లో కె-డ్రామాల్లో కనిపించి, మెప్పించిన డ్రెస్సుల్నీ కావాలంటే తెప్పిస్తున్నారు. ఫ్యూజన్ కల్చర్ మొదలయ్యాక అన్ని ప్రాంతాల్లో అన్నిరకాల ఆహారపదార్థాలూ కనిపిస్తున్నాయి. కానీ చాలావరకూ ఒకటో, రెండో ఫేమస్ విదేశీ ఫుడ్స్ మాత్రమే అందుబాటులో ఉంటే... ఈ కె-క్రేజ్‌తో మాత్రం ఇప్పుడు రకరకాల రుచులతో కొరియన్ రెస్టరంట్లే వచ్చాయి. సలాడ్ రైస్‌తో ఉండే బిబిమ్‌బప్, క్యాబేజీ-కొరియన్ ర్యాడిష్‌లతో తయారుచేసే కిమ్చీ, కొరియన్ నూడుల్స్... ఇలా ఎన్నో రకాల ఫుడ్ ఐటమ్స్ మనవాళ్లకీ నోరూరిస్తున్నాయి. కె-పాప్ అభిమానుల్నీ ఆకట్టుకునేలా బీటీఎస్, బ్లాక్ పింక్ పోస్టర్లతో పూర్తిగా కొరియన్ థీమ్ హోటళ్లూ ఉన్నాయి. ఇంకా రకరకాల కొరియన్ సాసులూ, రైస్‌కేక్ ప్యాకెట్లూ... దుకాణాల్లో అమ్ముతున్నారు. అంతేకాదు, కొన్ని కొరియన్ ఫుడ్స్... మన ట్రెండ్స్‌లోకి వచ్చాయి. 'నీకు మాత్రమే ప్రత్యేకం' అన్నట్టుగా ఉండే 'బెంటో మినీ కేక్స్' అలా వచ్చినవే. కొరియన్ లైఫ్ భారత్‌లో ఎంతలా ప్రభావం చూపుతోంది అంటే- బొమ్మల దగ్గర్నుంచి బ్యాగుల వరకూ దొరికే కొరియన్ స్టోర్లతో పాటు పూర్తిగా కొరియన్ వస్తువుల్ని అందించే 'కొరికార్ట్, కొరియన్‌మార్కెట్.ఇన్' పేర్లతో ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్లూ అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పౌడర్ దగ్గర్నుంచి వంట పాత్రల వరకూ అన్నీ కొరియన్‌వే ఉంటాయి. కొరియన్ స్కిన్‌కేర్, కె-బ్యూటీఇండియా, కొరియన్ బ్యూటీ ప్రొడక్ట్స్... ఇలా రకరకాల ఇన్‌స్టాగ్రామ్ పేజీల ద్వారా కూడా కె-వస్తువుల అమ్మకాలు జరుగుతున్నాయి. నున్నగా, మెరిసే చర్మంతో ఆకట్టుకునే కొరియన్ల అందానికి ఫిదా అయిపోతూ అలాంటి గ్లాసీ లుక్కును తెప్పించే సౌందర్య ఉత్పత్తుల్ని ఇక్కడివారూ ఇష్టపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారంతోపాటు రైస్ వాటర్, లావా బూడిద, వైట్ లోటస్, సుగంధ తైలాల్లాంటి సహజసిద్ధమైన పదార్థాల్ని వాడి తయారు చేసే కొరియన్ సౌందర్య ఉత్పత్తులకే ఓటేస్తున్నారు. మేకప్ వేసినట్టుగా కాకుండా సహజంగా కనిపించే ఈ కొరియన్ బ్యూటీ ఉత్పత్తుల్ని ఇదివరకు విదేశాల నుంచి తెప్పించుకుంటే- ఇప్పుడు మన దగ్గరా దొరుకుతున్నాయి. పెరిగిన ఈ కొరియన్ అభిమానాన్ని గమనించిన కొన్ని దేశీయ కంపెనీలూ కొరియన్ గ్లాసీ లుక్ క్రీమ్స్‌ని మార్కెట్లోకి తెచ్చాయి. ఇంకా చిట్టి చిట్టి హెయిర్ క్లిప్పులూ, ఫ్యాన్సీ హెయిర్‌బ్యాండ్లూ ఇదివరకే మార్కెట్లో ఉన్నా అవి కొరియన్ డ్రామాల్లోనూ కనిపించడంతో వాటికి మరింత క్రేజ్ పెరిగింది. హెయిర్ ఎక్స్‌టెన్షన్ల దగ్గర్నుంచి పిన్నుల వరకూ ఎన్నెన్నో కొరియన్ ఫ్యాన్సీ హెయిర్ యాక్సెసరీలు వచ్చాయి. అవేకాదు, 'ఫ్రంట్ బ్యాంగ్స్, బాయిష్ పిక్సీ, వేవీ బాబ్...' ఇలా రకరకాల కొరియన్ ఇన్‌స్పైర్డ్ హెయిర్ స్టైళ్లూ ట్రెండ్ అవుతున్నాయి. అలా మొదలైంది...దక్షిణ కొరియా... ఇంచుమించు ఐదుకోట్ల జనాభాతో ఉండే ఈ దేశం- ఇప్పుడు కొన్ని వందల కోట్ల మంది అభిమానుల్ని సంపాదించుకుంది. దేశ సంస్కృతిని విస్తరించుకుంటూ కె-పాప్, కె-డ్రామాలతో కొత్త ట్రెండ్‌ను సృష్టించింది. కొరియన్ వేవ్‌గా చెప్పే ఈ ట్రెండ్ 1990లో మొదలై ప్రస్తుతం ప్రపంచమంతా పాకిపోయింది. లాక్‌డౌన్‌లో దొరికిన వెసులుబాటుతో మరింత దూసుకుపోయింది. అది ఎంతలా అంటే... కొన్ని కోట్ల మంది చందాదారులతో నడుస్తున్న ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ చూసే ప్రతి పది మందిలో ఆరుగురు కొరియన్ డ్రామాలు చూస్తారట. అందుకే ఇప్పుడు ఇతర భాషలతోపాటూ హిందీ, తమిళం, తెలుగు భాషల్లోనూ ఈ కొరియన్ డ్రామాలు వచ్చేస్తున్నాయి. ప్రేమ, కుటుంబం, చదువు, పరిశోధన, థ్రిల్లర్... ఇలా రకరకాల అంశాల్లో ఆకట్టుకునే సన్నివేశాలతో తీర్చిదిద్దే కె- సిరీస్ అంతా ఈతరం ఆలోచనలకు చాలా దగ్గరవ్వడమూ, సాగతీతలు లేకుండా రెండూ, మూడూ నెలల్లోనే పూర్తయ్యే ఎపిసోడ్లతో ఉండటంతో యువతను కొరియన్ ప్రేమలో పడేస్తున్నాయి. ఎందరో అమ్మాయిల కలల రాజకుమారులు కొరియన్ హీరోలే అన్నట్టుగా మార్చేశాయి. ఇంకా, ఆ ఇష్టమే కొరియన్ భాషను నేర్చుకునేలా చేయడంతో పాటు కె-ఫ్యాషన్లను ఫాలో అయ్యేలా చేసింది.



## పై ఇన్ఫోటెక్ సాఫ్ట్వేర్ కంపెనీకి 13 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్):** విద్యతో పాటు ఉన్నత విలువలు కలిగి ఉండాలని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో మంగళవారం నిర్వహించిన పై ఇన్ఫోటెక్ ప్రాంగణ నియామకాలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రస్తుత ఆర్థిక మాంద్యంలో కూడా ప్రాంగణ నియామకాలు చేపట్టడం, వాటిలో తమ విద్యార్థులు ప్రతిభను చాటటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వారు పనిచేసే ప్రాంతంలో విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగి ఉండాలని వారికి దిశనిర్దేశ్యం చేసారు.
ఐటి సర్వీసెస్ మరియు ఐటి ప్రోవైడర్ కంపెనీ అయిన పై ఇన్ఫోటెక్ సంస్థలో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలప్పర్ ఉద్యోగానికి కళాశాలలో జరిగిన ప్రాంగణ నియామకాలలో 185 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు పాల్గొనగా 72 మంది మౌకిక పరీక్షకు అర్హత సాధించారు. వీరిలో చివరి దశలో 13 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. పై ఇన్ఫోటెక్ సంస్థకు అర్హత సాధించిన విద్యార్థులకు 3 నెలలు శిక్షణను ఇప్పిస్తారని ఈ సమయంలో వారికి నెలకు 25,000/- రూపాయలు స్టైఫండ్ అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. శిక్షణ అనంతరం వార్షిక ఆధాయంగా 8 లక్షల నుండి 9 లక్షల వరకు అందుతుందని వారు తెలియచేసారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పై ఇన్ఫోటెక్ హెచ్. ఆర్. డైరెక్టర్ విజయ్ జైస్వాల్, హెచ్.ఆర్. మేనేజర్ పియూష్ తివారి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ విజేతలను అభినందించిన భద్రాచలం మిమ్స్ డాక్టర్లు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 3/ అక్షరం న్యూస్ :** హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి తెలంగాణ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో భద్రాచలం సిటీస్టైల్ జిమ్ కు చెందిన క్రీడాకారులకు, 5 బంగారు పతకాలు, 2 కాంస్య పతకాలు, సాధించగా వారిని ఈరోజు భద్రాచలం మిమ్స్ హాస్పటల్ కు చెందిన డాక్టర్ గురుతేజ, ( ఆర్థోపెడిక్ ) డాక్టర్ బాలా ( ఎండి జనరల్) ఇద్దరూ సిటీ స్టైల్ జిమ్ లో పతకాలు సాధించిన విజేతలను, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా మిమ్స్ డాక్టర్స్ మాట్లాడుతూ, వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో రాణించి భద్రాచలానికి మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి, క్రీడా పరంగా మంచి పేరు తీసుకురావాలని, విజేతలకు సూచించడం జరిగింది. ఈ విజయానికి కారణమైన సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి నీ మిమ్స్ డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## ఘనంగా గణనాథుని ఆగమన్ ఊరేగింపు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 03 / అక్షరం న్యూస్ :** గణేష్ ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో గణనాథుని ప్రతిమలను తీసుకువస్తూ యువత కోలాహలం చేస్తున్నారు. రకరకాల డప్పు వాయిద్యాలను వాయిస్తూ ఊరేగింపుగా తీసుకురావడం అందరిని చూపు తిప్పుకునేలా చేసింది. జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు మహారాణా సతీష్, పవన్ ల ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని ఆగమన్ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సంఘం శ్రీకాంత్, మల్లాపురం శ్రీనివాస్, మహేష్ యాదవ్, శివ ముదిరాజ్, ఉస్సేన్, తిరుపతి, రుద్రపాటి ఉదయ్, గోపి, సాగర్, శ్రీనివాస్, ఎల్ల స్వామి, విజయ్ ముదిరాజ్, శివలింగం, వెంకట్, మారుతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి సారూ..!

**- రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలు**
**- సమన్వయ లోపంతో సమస్యను పరిష్కరించని మున్సిపల్, జలమండలి, ఇరిగేషన్ అధికారులు**
**- చర్యలు తీసుకోవాలని కోరుతున్న నవయువ యూత్ క్లబ్ సభ్యులు**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 03 / అక్షరం న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలతో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవ్పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్య తీవ్రమైంది. డ్రైనేజీ సమస్య ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బయటకు వెళ్లలేక, ఇంట్లోకి రాలేక నానా సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాల్సిన అధికారుల మధ్య సమన్వయ లోపంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. డ్రైనేజీ నీరు వర్షం వస్తే ఇళ్లలోకి వస్తుండడంతో ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితులు స్థానికంగా నెలకొన్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని మంగళవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి స్థానికులు కోరారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్వరగా పరిష్కరించాలని కోరడంతో కార్పొరేటర్ మున్సిపల్, జలమండలి అధికారులను సమస్యను వివరించి పరిష్కరించాలని సూచించారు. అయితే సమస్య పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు వచ్చిన జలమండలి, మున్సిపల్ అధికారులు సమస్య పరిష్కారం చేయడంలో విఫలమవుతున్నారు. ఈ సమస్యను మున్సిపల్ వారు పరిష్కరించాలని జలమండలి అధికారులు తెలుపుతుంటే, ఈ సమస్యను జలమండలి వారే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులు తెలుపుతుండటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. దీంతో సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా మారింది. పరిష్కరించకుండా అధికారులు చోద్యం చూస్తుండడంతో ప్రజలు ఆ ప్రాంతంలో నివసించలేక మరో ప్రాంతానికి వెళ్లలేక నానా అగచాట్లు పడుతున్నారు. అధికారుల సమన్వయ లోపం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తున్నా అధికారులు మాత్రం సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదనేది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కరించి భవిష్యత్తులో సమస్య పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అనంతరం నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోటా శ్యాం, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్ లు మాట్లాడుతూ.. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. లేదంటే సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

# అధిక వర్షాలు.. పంటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు..

**- వైరా అడిషనల్ వ్యవసాయ అధికారి కరుణా శ్రీ సూచనలు..**

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్):** జిల్లాలో గత కొన్ని రోజులుగా వర్షాలు కూరవడం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన వివిధ పంటల్లో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని తీసివేయా ఎడతెరిపి వర్షాలు కురుస్తున్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు, చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండాలి. రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచన లున్నందున రైతులు చెట్ల కింద నిలబడరాదు. పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల కింద ఉంచరాదు. వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు యాజమాన్య పద్ధతులు

**వరి:**
జిల్లాలో ఈ వానకాలం వరిని సుమారు 2.25 లక్షలు ఎకరాల్లో సాగు చేయడం జరుగుతుంది.
ప్రస్తుతం అధిక వర్షాలకు ఎక్కువగా ఉన్న నీటిని బయటకు పంపించాలి. ప్రస్తుత వాతావరణం లో అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, గమనించినట్లయితే నివారణకు గాను, ట్రైసైక్లోజోల్ంమా%శీ%కోజెబ్ 2.5 గ్రా లేదా ఐసో ప్రో తయోలిన్ 1.5 మి. లి లేదా కాసుగామైసిన్ 2.5 మి.లి, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.
ముందస్తు నివారణ చర్యలో భాగంగా ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను నాటిన 10 నుండి 15 రోజుల మధ్య వేసుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగు, ఉల్లి కోడును నివారించుకోవచ్చు.

**పత్తి:**
జిల్లాలో ఇప్పటివరకు పత్తిని సుమారు 1.93 లక్షల ఎకరాలలో సాగు చేయడం జరుగుతుంది. పత్తి చేలల్లో వర్షపు నీరు నిలవకుండా నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలి.
అధిక వర్షాలకు పోషకాలు అడుగు పొరల్లోకి వెళ్తాయి కాబట్టి, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 20-25 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ఎరువను మొక్కల మొదళ్ళలో 7-10 సెం.మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పాలి. తద్వారా మొక్కలు సాధారణ స్థాయికి వస్తాయి.
అధిక వర్షాలకు పసుపు రంగుకు మారిన పత్తి మొక్కలను సాధారణ స్థాయికి తీసుకురావడానికి మరియు ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 5-10 గ్రా. మొక్క వయసు బట్టి లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.
అధిక వర్షాల వలన, పత్తి మొక్కలకు నేల ద్వారా వ్యాప్తి చెందే వేరుకుళ్ళు లాంటి తెగుళ్ళను నివారించుటకు 3గ్రా. కాపర్-అక్సీ-క్లోరైడ్ లేదా కార్బన్డాజిం 1 గ్రా లేదా 2 గ్రా. కార్బెండజిమ్ ం



మ్యాంకోజెబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
నేల ఆరగానే వీలైనంత త్వరగా, అంతర కృషి చేయడం ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు త్వరగా కోలుకుంటాయి.
పత్తిలో రసం పీల్చే పురుగులు గమనించినట్లయితే అవసరాన్ని బట్టి మోనోక్రోటోఫాస్ 1.6 మి. లి లేదా ఫిప్రోనెల్ 2మి.లి లేదా ఇమిడక్లో ప్రిడ్ 0.25 మి .లి లేదా ఏసిఫేట్ 1.5 గ్రా, లీటర్ నేటికీ కలిపి పిచికారి చేయాలి.

**ప్రస్తుతం పూత దశలో ఉన్న పత్తిలో గులాబి..**
రంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున, గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు పెట్టి, తొలి దశలో 1500 పి పి యం, 5 మి.లి, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
పత్తిలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే, కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాం 1 గ్రా ప్లాంటోమైసిన్ లేదా పోషమేసిన్ లేదా స్ట్రేప్టోసైక్లిన్, 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మిరప:**
జిల్లాలో ఈ వాన కాలంలో మిరప సాధారణ విస్తీర్ణం 88,906 ఎకరాలు అంచనా ఉండగా, ఇప్పటివరకు సుమారు 9504 ఎకరాలలో నాటుకొని, సాగు చేయడం జరుగుతుంది.
అధిక వర్షాలకు నారుమడిలో, నారుకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, నారమడిలో నీరు నిలవకుండా చూసుకోవాలి.
నారు కుళ్ళు తెగులు నివారణకు, కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా లేదా రిడోమిల్ %ఎ౬% 2.5 గ్రా, లీటర్ నీటికి కలిపి భూమి అంతా తడిచేలా పిచికారి చేయాలి.
నాటు వేసిన పొలంలో, నీరు నిలవకుండా చూసుకొని, అధిక నీరును కాలువల ద్వారా బయటకు పంపాలి.
అధిక వర్షలకు నాటిన పొలంలో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున, నివారణకు గాను కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రా లేదా కాపర్ హైడ్రాక్సైడ్ 2.5 గ్రా లేదా కార్బెండేజిం 1 గ్రా, లీటర్ నీటికి కలిపి, మొక్క మొదలు భూమి తడిచేలా పిచికారి చేయాలి.
అధిక వర్షాలకు బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే, నివారణకు గాను కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాం స్టెప్టోసైక్లిన్ 1గ్రా, 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.
అధిక వర్షాలకు, పోషకాలు పోయి,మొక్కలు పసుపు రంగులోకి మారినట్లు గమనించినట్లయితే, మొక్క వయసు బట్టి 13-0-45 లేదా 19-19-19, 5-10 గ్రా, లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి.

**మొక్కజొన్న:**
మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదు కాబట్టి పొలం నుండి నీటిని వెంటనే తీసివేయాలి.
అధిక వర్షాల వల్ల నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్నీ ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత 5 గ్రా. 19-19-19 లేదా 20 గ్రా. డిఎపీ ఎరువును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి..
మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం, 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవచ్చు.
వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత వర్షాధార పంటకు పైపాటుగా ఎకరాకు 20 -25 కిలోల యూరియా, 10 కిలోల పోటాష్ ను వేసుకోవాలి.

**కంది:**
వీలైనంత త్వరగా మీరు బయటకు పంపి, నిరు నిలవకుండా చూసుకోవాలి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో, అధిక వర్షాలకు పైటాఫ్తోర ఎండుతెగులు ఆశించుటకు అవకాశం ఉన్నందున. తెగులు గమనించినచో నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**వేరుశనగ:**
ప్రస్థుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో మొదలుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు మొక్కల మొదళ్ళ దగ్గర 2గ్రా. కార్బండజిమ్ ం మ్యాంకోజేట్ మందును లీటరు నీటికి కలిపి నేలను తడపాలి.

**చెరకు:**
ముంపుకు గురైయ్యే ప్రాంతాలల్లో ప్రతీ 25 మీటర్లకు ఊటకాలువలు ఏర్పాటు చేసుకొని తోటలో నీరు నిలువకుండా మురుగు నీటి కాలువల ద్వారా నీటిని తీసివేయాలి.

**కూరగాయలు:**
టమాట, వంగ, బంతి పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు లేదా నాటిన పొలంలో వేరుకుళ్ళు తెగులు నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీ-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు, అనుకూలం. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. రైతు సోదరులు ఆయా పంటలలో, లక్షణాల గమనించి, సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించాల్సిందిగా కోరారు.

# వరద బాధితులకు నష్ట పరిహారాన్ని అందించాలి

**- జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి రామకృష్ణ మిరియాల**

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి రామకృష్ణ మిరియాల మాట్లాడుతూ భారీ వరదల కారణంగా అనేక కుటుంబాలు కట్టుబట్టల తో రోడ్డున పడ్డ పరిస్థితి . బాధితులకు సహాయం అందించడంలో ప్రభుత్వ యంత్రంగం పూర్తిగా విఫలం అయింది. బాధితులకు కనీసం మంచి నీరు,ఆహారం కూడా అందించలేని పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం వుంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజలకు అండగా నిలబడాలి, వరదల్లో సర్వం కోల్పోయిన ప్రతి కుటుంబానికి రెండు లక్ష రూపాయలు నష్ట పరిహారం అందించాలి,ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి, చనిపోయిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు 25 లక్షలు ఇవ్వాలి, వారి కుటుంబాలు కోలుకునే వరకు నిత్యావసర సరుకులను అందించాలి అని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఉపాధ్యక్షులు బానోత్ దేవేందర్,తుడుం ఉత్తమ్ రాజు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు సచ్చు శ్రవంత్ కన్నా, మధిర నాయకులు డేవిడ్, నగర కార్యదర్శి రచ్చ నాగరాజు, గంగాధర్, మాలిక్ పాల్గొన్నారు .



# పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని కలిసి వినతి సమర్పించిన పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్...**
**- త్వరలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన వేం నరేందర్ రెడ్డి...**

**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్3/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గార్ల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,త్వరలోనే గార్ల రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మానానికి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. కారెపల్లి మండలం గంగారం తండాకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరెంద్ర రెడ్డిని,



ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆద్వర్యంలో గార్ల మండల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కలసి గార్ల-రాంపురం మద్యలో ఉన్నా పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించిన వేం నరెంద్ర రెడ్డి సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదించి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు.వేం నరేందర్ రెడ్డిని కలసిన వారిలో ఇల్లందు ఏఎంసి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు మన్నెపల్లి సైదయ్య, వెంకయ్య, లింగాల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, ప్రసాద్,కొల్లి వెంకటేశ్వర్లు, యండి మోహిన్, లెనిన్ ,భూక్య అశోక్, నాగార్జున్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం నిలుపుదల చేయాలి






**- ఎమ్మెల్యేకు కాలనీవాసుల వినతి**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 3/ అక్షరం న్యూస్ :** జనావాసాల మధ్య "సెల్ టవర్ నిర్మాణం" నిలుపుదల చేయాలి.. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు మరియు అధికారులకు కాలనీవాసుల వినతి. స్పందించిన ఎమ్మెల్యే. తక్షణమే టవర్ పనులు ఆపాలని అధికారులకు ఆదేశాలు..జనావాసాల మధ్య నిర్మించే సెల్ టవర్ ను తక్షణమే నిలుపుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ లో సెల్ టవర్ నిర్మించేందుకు సెల్ కంపెనీ వారు ప్రయత్నించడంతో స్థానిక ప్రజలు సెల్ టవర్ నిర్మాణం ఆపాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు మరియు మండల తహసిల్దారు కు, గ్రామపంచాయతీ ఈవోకు వినతి పత్రం అందించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బాధితుల సమక్షంలోనే గ్రామపంచాయతీ ఈవో కు ఫోన్ చేసి తక్షణమే సెల్ టవర్ పనులను నిలిపివేయాలని ప్రజల సమ్మతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్ట వద్దని హెచ్చరించారు. ప్రజల అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేపట్టవద్దు సిపిఎం డిమాండ్. జగదీష్ కాలనీలో సెల్ టవర్ నిర్మించేందుకు సెల్ కంపెనీ వారు ప్రయత్నిస్తున్నారని, తక్షణం టవర్ నిర్మాణం పనులను నిలిపివేయాలని లేకుంటే ప్రజా ఆందోళన నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గద్దం స్వామి లు హెచ్చరించారు. స్థానిక ప్రజల సమ్మతి లేకుండా 80 అడుగుల ఎత్తు సెల్ టవర్ నిర్మాణం కు పూనుకోవడం దారుణమని అన్నారు. పేదలు మధ్యతరగతి ప్రజలు నివాసముంటున్న సెల్ టవర్ నిర్మించడం వల్ల సెల్ టవర్ రేడియేషన్ ద్వారా వచ్చే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. 80 అడుగుల ఎత్తు నిర్మించే సెల్ టవర్ గాలి దుమ్ములకు కూలిపోతే చుట్టూ ఉన్న గృహాలపై పడే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అందుకోసం స్థానిక ప్రజల అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేపట్ట రాదని అన్నారు. స్థానిక ప్రజలకు అండగా నిలబడి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కాలనీ ప్రజలు అంబోజిరత్నం, నాగమణి, బోడ మని, గడ్డం శివ, హరీష్, మహేష్, సుశీల, కనక రత్నం, ప్రియాంక, వసంత, ముత్యాలు, ప్రసాదు

# యువ శాస్త్రవేత్తకి ముఖ్యమంత్రి ఘన నివాళి





ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్): మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గంగారం తండా లో ఆదివారం వరద ప్రమాదంలో మృతి చెందిన నూనావత్ మోతిలాల్, ఆయన కుమార్తె యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్విని చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, దేశం ఒక యువ శాస్త్రవేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జాతీయ విపత్తు నిధులు వాటా రాబాట్టాలి..

**- పంట నష్టపరిహారం 10 వేల నుంచి ఆహార పంటలకు 25 వేలు వాణిజ్య పంటలకు 50 వేల రూపాయలకు పెంచాలి.**
**- భూమి కోతకు గురైన ఇసుక మేటలు వేసిన ఎకరాకు 50 వేల రూపాయలు అందించాలి..**
**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్)కొణిజర్ల:** తెలంగాణ రాష్ట్రం లో శని, ఆదివారాల్లో కురిసిన భారీ అతి భారీ వర్షాలు వరదలతో దెబ్బ తిన్న పంటలకు ప్రభుత్వం అందించే పరిహారం ఎకరాకు 10 వేల రూపాయలు నుంచి ఆహార పంటలకు 25 వేల రూపాయలు వాణిజ్య పంటలకు 50 వేల రూపాయలకు పెంచాలని అందుకు అవసరమైన నిధులు జాతీయ విపత్తు నిధులు రాబాట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కొణిజర్ల మండలం పగిడేరు పరివాహక ప్రాంతం లో భారీ వర్షాలు వరదలతో దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ పాలేరు, మున్నేరు, వైరా నది పరివాహక ప్రాంతాల్లో ఏరు వాగులు వంకలు వెంట ఉన్న పంట పొలాలు కోతకు గురికావడంతో పాటు ఇసుక మేటలు వేయడం జరిగింది అని అన్నారు, అతి భారీ వర్షాలు వలన నష్టం జరిగిన పంటలకు ఎకరాకు పది వేల రూపాయలు పరిహారం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం వేదికగా ప్రకటించారు అని,గత ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఖమ్మం పర్యటన లోనే ఉన్న పరిహారం రెట్టింపు చేశారు అని, రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న పరిహారం ఆహార పంటలకు 25 వేల వాణిజ్య పంటలకు 50 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు,పంట నష్టం తోపాటు భూములు కోతకు గురైన ఇసుక మేటలు వేసిన ఎకరాకు 50 వేల రూపాయలు అదనంగా చెల్లించాలి అని అన్నారు. విద్యుత్ మోటార్లు పైపు లైన్లు ధ్వంసం అయిన పరిస్థితి నెలకొంది అని అన్నారు, వ్యవసాయ విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయుటకు అవసరమైన మర్మమతులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు, పశువులకు పరిహారం అందించాలి అనే ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నామని,పంట నష్టపరిహారం పై పునరాలోచన చేయాలని కోరారు, వ్యవసాయ అధికారులు దెబ్బ తిన్న పంటలను పరిశీలించి వెంటనే పరిహారం జాబితా రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మండవ బ్రహ్మశ్వరావు, సీతారాములు, కస్నా,రామా, తదితరులు పాల్గొన్నారు.

# సహాయం కోసం వస్తే.. దాడులు చేస్తారా..?

**- వరదబాధితులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది**
**- మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ వాహనాలపై దాడి కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం**
**- ఖమ్మంలో కాంగ్రెస్ గుండాల దాడి పై టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆగ్రహం**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.03/ అక్షరం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన ప్రతిసారి దాడులు చేయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాడని, సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి మొదలుకొని.. నేడు ఖమ్మంలో జరిగిన దాడి వరకు ప్రతి దాడి వెనుక రేవంత్ ప్రభుత్వ వైఫల్యం ఉందని, చిల్లర పనులు మానుకోకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. మున్నేరు వరద కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులను పరామర్శించి వారికి బాసటగా నిలిచి వారి కన్నీరు తుడిచేందుకు వచ్చిన మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి వాహనాలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో వరద బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, సహాయం అందని ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. ప్రజలకు సాయం చేయడం చేతగాక, సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈ దాడికి తెగబడ్డారన్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండట%శీ% తప్పా?.. అని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయటం చేతకాదు కాని సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయటం సిగ్గు చేటన్నారు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఎన్ని దాడులు చేసిన సరే, ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరన్నారు. కాంగ్రెస్ చేతగాని పాలనను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇటువంటి మూరు?లు ప్రజాపాలన అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, ఇటువంటి దాడులను మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు ప్రతీ ఒక్కరూ ఖండించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు.

# కార్మికుల సంక్షేమ పథకాలు ఎత్తివేసే కుట్రను తిప్పికొట్టండి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్**
**- సంక్షేమ పథకాల అమలును ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లేబర్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 3/ అక్షరం న్యూస్ :** రాష్ట్రం లో సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీలకు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆద్వర్యం లో కార్మిక శాఖా అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జాకీర్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ మాట్లాడుతూ 1996 కేంద్ర చట్టం ద్వారా ఏర్పడిన రాష్ట్ర సంక్షేమ బోర్డు లను నీరు గార్చడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కొనసాగింపే రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ద్వారా అమలు జరుపుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీల కు అప్పగించడం తప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్రం లో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులుంటే 15 లక్షల మంది కార్మికులను మాత్రమే రెన్యువల్ చేశారని అన్నారు. దసంక్షేమ బోర్డు లో ఉన్న కార్మికుల క్లెయిమ్ లు భారీగా పెండింగ్ లో ఉన్నాయని, వాటికి కేటాయించిన బడ్జెట్ ని రాష్ట్ర ప్రభుత్వం వేరే అభివృద్ధి పనులకు మళ్లించిందని అన్నారు. పెండింగ్ లో క్లెయిమ్ లను పరిష్కరించమని కార్మికులు,యూనియన్ లు డిమాండ్ చేస్తుంటే,వాటిని పరిష్కరించకపోగా,సంక్షేమ బోర్డు ద్వారా అమలు జరుపుతున్న పథకాలను ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం అని అంటే ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవడం తప్ప మరొకటి కాదన్నారు. సంక్షేమ బోర్డు లోని 1350 కోట్లను దారి మళ్లించి, కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. సంక్షేమ బోర్డు సలహా మండలిని ఏర్పాటు చేయకుండా,కార్మిక సంఘాల భాగస్వామ్యం చేయకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలు బాధ్యత ఇన్స్ రెన్స్ కంపెనీలకు అప్పగిస్తే చిన్న చిన్న కారణాలతో క్లెయిమ్ లను తిరస్కరించే పరిస్థితి ఉండటమే కాక అడ్డగోలుగా షరతులు పెట్టి కార్మికులకు పథకాలు వర్తించకుండా చేసే పరిస్థితి వస్తుందని అన్నారు సిఐటియు కన్వీనర్ యం.బీ.నర్సారెడ్డి మాట్లాడుతూ సిఐటియు నాయకత్వం లో పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు ని కాపాడుకోవడానికి సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రమాద మరణం 6 లక్షల 30 వేల రూపాయలు నుండి 5 లక్షలకు తగ్గించే ప్రతిపాదన టెండర్లలో ఉన్నదని,వివాహం,ప్రసూతి, సహజ మరణం,పెన్షన్,స్కాలర్ షిప్ లు,గృహ వసతి, అడ్డాలలో సౌకర్యాలు కల్పన వంటివి ఎండమావిలాగా మారిపోయే పరిస్థితి వస్తుందని అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులు 1350 కోట్లను వెంటనే వెనక్కి తెప్పించాలనిని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం లేబర్ అధికారి ఏసుపాదం కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఏసు పాదం మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి మీ సమస్యలను తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ పట్టణ కమిటీ సభ్యులు నకిరి కంటి నాగరాజు,బిల్డింగ్ వర్కర్స్ యునియన్ పెయింటర్స్, చాట్ల శ్రీనివాసరావు దుర్గారావు రాము వేణు జిన్నా రాజు తో పాటు రాడ్ బెండింగ్, మార్బుల్,యూనియన్ నాయకులు. పాల్గొన్నారు.

## 3లక్షల సహాయంతో దాతృత్వం చాటుకున్న 44వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు ..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 3 (అక్షరంన్యూస్): ఖమ్మం:** మున్నేరు వరద ప్రవాహంతో తీవ్రంగా నష్టపోయిన వారి జీవన స్థితిగతులను చూసీ పలువురు చలించి పోతున్నారు. నష్ట పోయిన కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయి. మున్నేరు పరివాహక ప్రాంతాల్లో ఒంటిపై కట్టు బట్టలు తప్ప ఒక్క వస్తువు కూడా లేకుండా వరద ఉధృతికి కొట్టుక పోవడంతో ప్రజలు నిరాశా నిస్పృహలతో దాతల సహకారంకోసం ఎదురుచూస్తున్నారు. ఒక్క పూట పని మానేసినా పూట గడవని నీరు పేదలకు రేవంత్ సర్కార్ చేస్తున్నా సహాయానికి తోడుగా తమ వంతు కర్తవ్యంగా ఖమ్మం నగరంలో 44వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు పాలెపు వెంకటరమణ - విజయ దంపతులు, తమ దాతృత్వం చాటుకోని మూడు లక్షల రూపాయల చెక్ ను మంత్రీ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ దంపతులను రాష్ట్ర మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా,హార్థికంగా స్పందించి వారిని ఆదుకునే ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళీ, తుపాకుల 3లక్షల సహాయం తో దాతృత్వం చాటుకున్న 44వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు

**దంపతులు అభినందించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం: మున్నేరు వరద ప్రవాహంతో తీవ్రంగా నష్టపోయిన వారి జీవన స్థితిగతులను చూసీ పలువురు చలించి పోతున్నారు. నష్ట పోయిన కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయి. మున్నేరు పరివాహక ప్రాంతాల్లో ఒంటిపై కట్టు బట్టలు తప్ప ఒక్క వస్తువు కూడా లేకుండా వరద ఉధృతికి కొట్టుక పోవడంతో ప్రజలు నిరాశా నిస్పృహలతో దాతల సహకారంకోసం ఎదురుచూస్తున్నారు. ఒక్క పూట పని మానేసినా పూట గడవని నీరు పేదలకు రేవంత్ సర్కార్ చేస్తున్నా సహాయానికి తోడుగా తమ వంతు కర్తవ్యంగా ఖమ్మం నగరంలో 44వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు పాలెపు వెంకటరమణ - విజయ దంపతులు, తమ దాతృత్వం చాటుకోని మూడు లక్షల రూపాయల చెక్ ను మంత్రీ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ దంపతులను రాష్ట్ర మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా,హార్థికంగా స్పందించి వారిని ఆదుకునే ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళీ, తుపాకుల3లక్షల సహాయం తో దాతృత్వం చాటుకున్న 44వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు

**దంపతులు అభినందించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం: మున్నేరు వరద ప్రవాహంతో తీవ్రంగా నష్టపోయిన వారి జీవన స్థితిగతులను చూసీ పలువురు చలించి పోతున్నారు. నష్ట పోయిన కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయి. మున్నేరు పరివాహక ప్రాంతాల్లో ఒంటిపై కట్టు బట్టలు తప్ప ఒక్క వస్తువు కూడా లేకుండా వరద ఉధృతికి కొట్టుక పోవడంతో ప్రజలు నిరాశా నిస్పృహలతో దాతల సహకారంకోసం ఎదురుచూస్తున్నారు. ఒక్క పూట పని మానేసినా పూట గడవని నీరు పేదలకు రేవంత్ సర్కార్ చేస్తున్నా సహాయానికి తోడుగా తమ వంతు కర్తవ్యంగా ఖమ్మం నగరంలో 44వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు పాలెపు వెంకటరమణ - విజయ దంపతులు, తమ దాతృత్వం చాటుకోని మూడు లక్షల రూపాయల చెక్ ను మంత్రీ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ దంపతులను రాష్ట్ర మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందించారు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా,హార్థికంగా స్పందించి వారిని ఆదుకునే ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మేయర్ నీరజ,కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళీ, తుపాకుల యల గొండ స్వామీ ఉన్నారు.

## ముంపు కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలి..

**- భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 3/ అక్షరం న్యూస్ :** గోదావరి వరదల కారణంగా ముంపునకు గురయ్యే కాలనీలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ తెలిపారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ, ఆశోక్‌నగర్ కొత్తకాలనీలో ఆయన పర్యటించి, వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, కాలనీలోకి వరద నీరు చేరిన వెంటనే సంబంధిత అధికారులకు సమచారం అందించాలని ఆయన అన్నారు. గోదావరి వరద నీరు వేగంగా పెరుగుతుందని, కావున ఎవరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100 కు గాని లేదా 8712682106 నంబర్‌కు కాల్ చేయాలని కాలనీ వాసులకు ఏఎస్పీ అవగాహన కల్పించారు. అనంతరం కరకట్ట వద్ద ఉన్న విస్తా కాంప్లెక్స్ తో పాటు గోదావరి స్నాన ఘట్టాలను ఆయన పరిశీలించి, గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతి వేగంగా పెరుగుతుండడంతో ఎవరినీ గోదావరి నదిలో స్నానం చేసేందుకుఅనుమతించవద్దని అధికారులకు తెలిపారు. అదే విధంగా గోదావరి వరద ఉధృతిని తిలకించేందుకు ఎవరిని అనుమతించవద్దని టౌన్ పోలీసులను ఆయన ఆదేశించారు.

## నార్సింగి మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధుల నివారణే ధ్యేయం

**- మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 03 / అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చొరవతో పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ వైద్య శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి వైద్యశాఖ అధికారులకు సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ మేరకు పలు సూచనలు సలహాలను ఆమె సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. సీజనల్ వ్యాధులను తరిమికొట్టేందుకు ఎంత దూరమైన వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యోగేష్, మెడికల్ ఆఫీసర్, సిహెచ్ఓ, హెచ్ ఓ, బి హెచ్ ఎన్, హెల్త్ సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609